


శుక్రవారం 11 సెప్టెంబర్ 2026 పేజీలు : 8

# ర్యాపూర్ (బి) ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి



# పొలాల పండగతో పల్లెల్లో సందడి

ఇంద్రవెల్లి: రైతుల జీవనంతో ముడి పడిన పొలాల పండగను గురువారం ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయ ప్రాంగణంలో భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పండుగను పురస్కరించుకొని రైతులు తమ ఎడ్లను శుభ్రంగా కడిగి, రంగు రంగుల ముగ్గులు, పూలమాలలు, వివిధ అలంకరణలతో ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా గ్రామ పటేల్ మారుతి, సర్పంచి మోహన్‌తో కలిసి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మంగళ అష్టిక పాడారు. తదనంతరం గ్రామ పటేల్ మారుతి తోరణం తెంపారు. అనంతరం ఎడ్లను రైతులు తమ ఇళ్లకు తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి, బూరెలు (పూర్ణాలు) వంటకాన్ని నైవేద్యం సమర్పించారు. తమ పశువులను కాపాడే కాపరికి సంప్రదాయబద్ధంగా తెల్లటి వస్త్రాలను బహుకరించారు. తమ పంట పొలాల్లో పండించిన పంటలను ఇచ్చారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు.



## పుష్కరాల పనులన్నీ శాఖల సమన్వయంతో చేపట్టాలి

గడువులోగా పనులు పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

బాసరలో పుష్కరాల పనులపై జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి అధికారులతో సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్



## లోక్ అదాలత్‌తో వివాదాలకు త్వరిత పరిష్కారం

రాజీయే రాజమార్గం.. మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

జిల్లా ఎస్పీ నితికా పంత్



# బొగ్గు గనుల్లో శ్రమించిన కార్మికుడు వృద్ధాప్యంలో ఎలా జీవించగలడు?”

## పెరుగుతున్న జీవన వ్యయానికి అనుగుణంగా పెన్షన్ పెంపు అత్యవసరం

## సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణుమాధవ్

**మంచిర్యాల, 10,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** గత 25 ఏళ్లలో నిత్యావసర వస్తువుల ధరలు, వైద్య ఖర్చులు, విద్యుత్, ఇల్లు, రవాణా తదితర జీవన వ్యయాలు అనేక రెట్లు పెరిగినప్పటికీ, వృద్ధాప్యంలో ఉన్న బొగ్గు కార్మికుల పెన్షన్ మాత్రం వారి జీవన వ్యయానికి అనుగుణంగా పెరగలేదని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణుమాధవ్ ఆవేదన వ్యక్తం చేశారు. మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో తనను సన్మానించిన ఆహ్వాన కమిటీ సభ్యులకు వేణుమాధవ్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కోల్ మైన్స్ పెన్షన్ విధానం, పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన వివరించారు. 1948లో ఆనాటి కేంద్ర కార్మిక శాఖ మంత్రి బాబు జగ్జీవన్ రామ్ చేతుల మీదుగా కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ప్రారంభమైందని, అనంతరం 1971లో ఫ్యామిలీ పెన్షన్ స్కీం అమల్లోకి వచ్చిందని తెలిపారు. అయితే ఆ పథకం ప్రధానంగా మరణించిన ఉద్యోగుల వితంతువులకు కుటుంబ పెన్షన్ అందించే విధంగా ఉండేదన్నారు. దీర్ఘకాల పోరాటాల అనంతరం 1998 మార్చి 31 నుంచి కోల్ మైన్స్ పెన్షన్ స్కీం అమల్లోకి వచ్చిందని, అప్పటి పరిస్థితులను



పరిగణనలోకి తీసుకుని కనీస పెన్షన్‌ను కేవలం రూ.350గా నిర్ణయించారని పేర్కొన్నారు. దీనిని అప్పట్లో కార్మిక సంఘాల నాయకులు కార్మికులకు లభించిన లి“మూడవ బెనిఫిట్”లిగా అభివర్ణించారని గుర్తుచేశారు. అయితే పెన్షన్ స్కీం నిబంధనల ప్రకారం ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి పెన్షన్‌ను సమీక్షించి, ధరల పెరుగుదల, జీవన వ్యయానికి అనుగుణంగా సవరణలు చేయాల్సి ఉన్నప్పటికీ ఈ అంశంపై కార్మిక సంఘాల నాయకత్వం, ప్రభుత్వాలు తగిన స్థాయిలో దృష్టి సారించకపోవడం దురదృష్టకరమ న్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కోల్ మైన్స్ పెన్షన్‌కు డీఏను అనుసంధానం చేయడం అత్యవసరమని వేణుమాధవ్ అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెన్షన్‌లో క్రమం తప్పకుండా సవరణ జరిగే విధానాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కనీస కోల్ మైన్స్ పెన్షన్‌ను రూ.15,000కు పెంచాలని సింగరేణి విశ్రాంత ఉద్యోగులు డిమాండ్ చేశారు. వృద్ధాప్యంలో మందులు, వైద్య చికిత్సలు, రోజువారీ జీవన అవసరాలకు రూ.1,000 వంటి అతి తక్కువ మొత్తాన్ని పెన్షన్‌గా ఇవ్వడం ఏమాత్రం సమంజసం కాదన్నారు. “కనీస పెన్షన్ రూ.1,000 అనేది ఒక రాజకీయ నాయకుడు వేసుకునే చెప్పుల ఖరీదు కూడా కాదు. అలాంటి మొత్తంతో జీవితాంతం బొగ్గు గనుల్లో శ్రమించిన కార్మికుడు వృద్ధాప్యంలో ఎలా జీవించగలడు?” అని ప్రశ్నించారు. బొగ్గు గనుల్లో దశాబ్దాల పాటు ప్రాణాలను పణంగా పెట్టి దేశ ఆర్థిక వ్యవస్థకు, ఇంధన రంగానికి సేవలందించిన కార్మికులకు వృద్ధాప్యంలో గౌరవప్రదమైన జీవితం అందించేలా తగిన పెన్షన్ కల్పించడం ప్రభుత్వాల బాధ్యత అని వేణుమాధవ్ స్పష్టం చేశారు. కోల్ మైన్స్ పెన్షన్ సమస్య పరిష్కారానికి పెన్షనర్లు, కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.

# పేదల భూములు దోచుకోవడానికే 22ఏ నిషేధిత జాబితా

**బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి**

**మంచిర్యాల, 10,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** పట్టా ఉన్న నివాస, వ్యవసాయ భూములను 22ఏ నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు గురువారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. 22ఏ నిషేధిత జాబితాలో తమ భూములు చేరిన బాధితుల నుంచి స్వీకరించిన దరఖాస్తులను కూడా కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, పేద ప్రజల భూములను దోచుకోవడానికే కాంగ్రెస్ ప్రభుత్వం 22ఏ నిషేధిత భూముల జాబితాను తీసుకువచ్చిందని ఆరోపించారు. ప్రభుత్వ స్థలాలు కానప్పటికీ, మధ్యతరగతి ప్రజలకు చెందిన పట్టా భూములను సైతం నిషేధిత భూముల జాబితాలో చేర్చారని అన్నారు. దీనివల్ల భూ యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు గతంలో 22ఏ జాబితాలో ఒక్కరి పేరు ఉన్నా రాజీనామా చేస్తానని చెప్పిన మాటకు కట్టుబడి ఉండాలని రఘునాథ్ డిమాండ్ చేశారు. మంచిర్యాల నియోజకవర్గంలోని 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూములను తొలగించాలని, లేనిపక్షంలో ఎమ్మెల్యే రాజీనామా చేయాలని కోరారు. 22ఏ జాబితాలో జరిగిన తప్పిదాలకు బాధ్యత వహిస్తూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. 22ఏ నిషేధిత భూముల జాబితా కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు న్యాయం జరిగే వరకు వారి పక్షాన బీజేపీ పోరాటం కొనసాగిస్తుందని రఘునాథ్ వెరబెల్లి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గోపతి రాజయ్య, గడ్డం స్వామి రెడ్డి, నాగిరెడ్డి హేమంత్ రెడ్డి, నందుర్క సుగుణ, మొరుపుటల



సంజీవ్, బెడద సురేష్, కొండ వెంకటేష్, పతిపాక సంతోష్, గడికొప్పుల సురేందర్, బత్తుల శేఖర్, ఎంబడి సురేందర్, ముత్తె అనిల్, చుంచు గిరిధర్, ముత్తె వెంకటేష్, దార శేఖర్, దుమ్మని సత్తయ్య, అక్కల దివ్య, నల్ల రవి, మంద రాజేందర్, రాకేష్ రెన్వ, బొంగొని శ్రీనివాస్, కొట్టే ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల పై చర్యలు తీసుకోవాలి.

### --జన్నారం పీఎస్ లో కాంగ్రెస్ ఫిర్యాదు

**జన్నారం,సెప్టెంబర్10(ప్రజాజ్యోతి)** ఎర్రవెల్లి ఫామ్‌హౌస్ వద్దకు దళితులు వచ్చారని వారు వచ్చిన ప్రదేశాలను పసుపు నీళ్ళతో శుద్ధి చేయాలని బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఆదేశాలతో శుద్ధి చేశామని దళితులను అవమానించేలా మాట్లాడిన బీఆర్ఎస్ మహిళా నాయకురాలు పావని గౌడ్, సునితా రావులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జన్నారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు అజ్మీరా నందు నాయక్ ఆధ్వర్యంలో గురువారం రోజున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దళితుల ఆత్మగౌర వాన్ని దెబ్బతీసేలా ఎవరైనా వ్యవహరిస్తే ప్రభుత్వం, పోలీసులు చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి,ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. దళితుల గౌరవం, హక్కులను కాపాడటంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, పట్టణ అధ్యక్షుడు మంద రాజేష్, ఏఎంసీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్ పసివుల్ల, మాజీ అధ్యక్షుడు ముజఫర్,



నాయకులు ఇసాక్, ప్రవీణ్, దుమల రమేష్, కరుణాకర్, షాకీర్, ముజ్జు, నానేశ్వర్, సుధాకర్ నాయక్, మచ్చ శంకరయ్య, రియాజుద్దీన్, రజాక్, ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య స్కూల్‌లో ఘనంగా ఇన్వెస్టిచర్ సెరిమనీ

**విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడమే లక్ష్యం**

**మంచిర్యాల షీటీమ్ ఎస్సై హైమా**

**పాఠశాల ప్రిన్సిపాల్ అశ్విని**

**మంచిర్యాల, 10,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల లక్ష్మీనగర్ లోని శ్రీ చైతన్య స్కూల్‌లో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు బాధ్యతాయుత భావన, క్రమశిక్షణను పెంపొందించే ఉద్దేశంతో ఇన్వెస్టిచర్ సెరిమనీని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన స్టూడెంట్ క్యాబినెట్ సభ్యులకు బ్యాడ్జీలను అందజేసి, వారి బాధ్యతలను అధికారికంగా అప్పగించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అశ్విని మాట్లాడుతూ, నాయకత్వం అంటే కేవలం పదవి కాదని, బాధ్యత, క్రమశిక్షణ, సేవాభావం, నిజాయితీతో ముందుకు నడిపించే సామర్థ్యమని అన్నారు. విద్యార్థులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పాఠశాల నియమాలను పాటించాలని, తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంచిర్యాల షీటీమ్ ఎస్సై హైమా మాట్లాడుతూ,



విద్యార్థుల్లో రాజకీయ అంశాలపై అవగాహన కల్పించడంతో పాటు భవిష్యత్‌లో ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలుసుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థినుల భద్రత విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన విధానాలపై దిశానిర్దేశం చేశారు. అనంతరం ఇన్వెస్టిచర్ సెరిమనీలో విజయం సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు, జోనల్ పీఈటీ రాజేందర్, పాఠశాల డీన్ శ్యాంసుందర్, పీఈటీ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ స్ఫూర్తిప్రదాత రజక సంఘం నాయకులు

**దండేపల్లి, సెప్టెంబర్ 10(ప్రజాజ్యోతి):** తెలంగాణ వీరనారి, పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని మ్యాదరిపేట గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రజక సంఘం అధ్యక్షుడు మందపల్లి వెంకటేష్ మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం ఐలమ్మ చేసిన వీరోచిత పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చొప్పదండి అనూష-రాజేష్, రజక



సంఘం నాయకులు బట్టి శంకర్, కడతల సతీష్, ఎనగందుల అబ్బి, శనిగరపు అనిల్, రాజన్న, సతీష్, రమేష్, అలాగే కుమ్మరి వినోద్, పిట్టల సతీష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం



## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, 10, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** సామాజిక అన్యాయాలు దోపిడీ, అణచివేతను ఎదురించి చాకలి ఐలమ్మ సాగించిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో వీరనారి చాకలి ఐలమ్మ 41వ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతీరామ్, కుల సంఘాల ప్రతినిధులతో కలిసి హాజరై చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం చాకలి ఐలమ్మ



చూపిన ధైర్యసాహసాలు, పట్టుదల నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. వెట్టి చాకిరీ, దోపిడీ, అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడి మహిళా చైతన్యానికి, సామాజిక న్యాయానికి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమానత్వం, సామాజిక న్యాయం, మహిళా సాధికారత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. అనంతరం కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణేశ విగ్రహాలను పంపిణీ చేసి మట్టి వినాయక విగ్రహాల వినియోగంపై గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణహితమైన మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా జలవనరుల కాలుష్యాన్ని నివారించవచ్చని, ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. రసాయనిక రంగులు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలకు బదులుగా మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగించి పర్యావరణహితంగా వినాయక చవితి వేడుకలను నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

**అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె పోరాటం చిరస్మరణీయం**



**ఆసిఫాబాద్, సెప్టెంబరు 10 ప్రజా జ్యోతి** అణగారిన వర్గాల హక్కులు, సామాజిక సమానత్వం, బలహీన వర్గాల సంక్షేమం కోసం వీరనారి చాకలి ఐలమ్మ చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ అనిల్ మర్మాట్, మార్కెట్ కమిటీ చైర్మన్ మంగలతతో కలిసి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యువరాజ్ మర్మాట్ మాట్లాడుతూ భూమి హక్కులు, సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవం కోసం చాకలి ఐలమ్మ సాగించిన పోరాటం చిరస్మరణీయమన్నారు. ఆమె పోరాట పటిమ ధైర్యం నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి నదీం మజీద్, బీసీ సంఘాల నాయకులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సమావేశం పేరుతో ప్రజా ధనం దుర్వినియోగం

**ప్రజా సమస్యలు, బీసీల సమస్యలను గాలికి వదిలేశారు**

**తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు, హైకోర్టు ప్రముఖ న్యాయవాది పేరం అలేఖ్య**

**మంచిర్యాల, 10, సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** అసెంబ్లీ సమావేశాల పేరుతో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు, హైకోర్టు ప్రముఖ న్యాయవాది పేరం అలేఖ్య విమర్శించారు. అసెంబ్లీ సమావేశాలు ప్రజా సమస్యలపై చర్చించి పరిష్కార మార్గాలు చూపాల్సిన వేదిక అని, అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ప్రజా ధనాన్ని ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. ఒక రోజు అసెంబ్లీ నిర్వహణకు లక్షల రూపాయల ప్రజా ధనం ఖర్చవుతోందని, అదే మొత్తంతో ఎంతోమంది పేద విద్యార్థులకు ఫీజులు చెల్లించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమం కంటే ప్రచారానికే ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు. అసెంబ్లీ నిర్వహణ ఖర్చులపై ప్రజలకు పూర్తి వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రోడ్లు, తాగునీరు, వైద్యం, ఉపాధి వంటి అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందుల కొరత, యువతకు ఉద్యోగాల కొరత వంటి సమస్యలపై అసెంబ్లీలో సమగ్రంగా చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. బీసీలకు ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోందని పేరం అలేఖ్య ఆరోపించారు. రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు కేటాయించిన బడ్జెట్‌లో కూడా పూర్తి స్థాయిలో నిధులు ఖర్చు చేయడం లేదని అన్నారు. బీసీ హాస్టళ్లలో నాణ్యమైన భోజనం అందకపోవడం, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోవడం, బీసీ కులగణన అంశాన్ని నిర్లక్ష్యం చేయడం బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలని అన్నారు. అసెంబ్లీ నిర్వహణకు సంబంధించిన ఖర్చులపై వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని, బీసీ, ఎస్సీ, ఎస్టీ సబ్-ప్లాన్ నిధుల దారి మళ్లింపుపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలు, బీసీ కులగణన అంశాలపై అసెంబ్లీలో చర్చ జరపకపోతే ప్రజా కోర్టుల్లో, న్యాయస్థానంలో పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. "ప్రజా ధనం ప్రభుత్వ పెద్దల జాగీరు కాదు.. అది ప్రజల చెమట" అని పేరం అలేఖ్య తెలిపారు .

## కేలో ఇండియా కబడ్డీ ఎంపిక పోటీలు

**మంచిర్యాల, 10, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేలో ఇండియా యూత్ అండ్ స్పోర్ట్స్ కబడ్డీ పోటీలకు 18 సంవత్సరాల బాలుర, బాలికల జిల్లా స్థాయి ఎంపిక పోటీలు గురువారం నిర్వహించనున్నట్లు తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి కే. కార్తీక్ తెలిపారు. ఈ నెల 10న ఉదయం 9 గంటలకు సాధన స్పోర్ట్స్ డిఫెన్స్ అకాడమీలో ఈ ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న కబడ్డీ క్రీడాకారులు ఉదయం 9 గంటలకు కే. కార్తీక్కు రిపోర్టు చేయాలని సూచించారు. అర్హతలు: 01,జనవరి ,2008 తర్వాత, 31, డిసెంబర్ 2026 లోపు జన్మించిన బాలురు, బాలికలు ఈ ఎంపిక పోటీల్లో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. బాలుర బరువు 75 కిలోల లోపు, బాలికల బరువు 65 కిలోల లోపు ఉండాలని తెలిపారు .క్రీడాకారులు తమ ఆధార్ కార్డు, బోనఫైడ్ సర్టిఫికెట్, రూ.200 తీసుకుని హాజరు కావాలని సూచించారు. ఎంపికైన జిల్లా జట్టు క్రీడాకారులు ఈ నెల 12న హైదరాబాద్లోని సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు.ఈ ఎంపిక పోటీలకు అన్ని మండలాల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు క్రీడాకారులను ప్రోత్సహించి పాల్గొనేలా చూడాలని సంప్రదించవలసిన ఫోన్ నంబర్: 9912029691 అని వివరించారు

## గడప గడపకు ధ్యాన ప్రచారం

**మహిళల్లో ధ్యానంపై అవగాహనకు విశేష స్పందన**



**మంచిర్యాల, 10, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** మహిళల్లో మానసిక ప్రశాంతత, ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు ధ్యానం పట్ల అవగాహన కల్పించే లక్ష్యంతో మంచిర్యాల పట్టణంలో 'గడప గడపకు ధ్యాన ప్రచారం' కార్యక్రమాన్ని మహిళలు చేపట్టారు. పట్టణంలోని గద్దిరాగడి ప్రాంతంలో బ్రహ్మర్షి పితామహ పిరమిడ్ ధ్యాన కేంద్రం మంచిర్యాల జిల్లా అంబాసిడర్ అలఓయిన అనురాధ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటిని సందర్శిస్తూ మహిళలకు ధ్యానం, సహజ్ఞానం, ఆధ్యాత్మిక చైతన్యం వల్ల కలిగే ప్రయోజనాలను సులభంగా అర్థమయ్యే విధంగా వివరించారు. రోజువారీ జీవితంలో ఎదురయ్యే ఒత్తిడి, ఆందోళన, మానసిక అలసటను అధిగమించేందుకు ధ్యానం ఎంతగానో ఉపయోగపడుతుందని అవగాహన కల్పించారు. అనంతరం మహిళలకు సమూహంగా ధ్యానం చేయించి, కొద్దిసేపు ప్రశాంత వాతావరణంలో ధ్యానంలో నిమగ్నం చేశారు. ఈ కార్యక్రమం ఈ నెల 9వ తేదీ బుధవారం ప్రారంభమై, గురువారం మంచిర్యాల పట్టణంలోని అమ్మ గార్డెన్స్ ప్రాంతం రోడ్ నంబర్ 26 లో కొనసాగింది. ఈ కార్యక్రమానికి స్థానిక మహిళల నుంచి మంచి స్పందన లభించింది. ధ్యానం పట్ల ఆసక్తి చూపిన పలువురు మహిళలు కార్యక్రమంలో పాల్గొని ధ్యాన పద్ధతులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, 'గడప గడపకు ధ్యాన ప్రచారం' కార్యక్రమాన్ని నెలరోజుల పాటు పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో కొనసాగించనున్నట్లు తెలిపారు. ప్రతి మహిళ ధ్యానాన్ని తమ నిత్యజీవితంలో భాగంగా చేసుకోవాలని, కుటుంబంలో ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పేందుకు ధ్యానం దోహదపడుతుంద న్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## కష్టమైనా ఇష్టంతో చదవాలి : రాఘవేంద్ర గ్రూప్స్ చైర్మన్ ఎర్ర చంద్ర శేఖర్



**జన్నారం,సెప్టెంబర్10 (ప్రజాజ్యోతి)** విద్యార్థులకు క్రమశిక్షణ ఎంతో అవసరమని, క్రమశిక్షణ లేని వారు దారం తెగిన గాలి పటంతో సమానమని రాఘవేంద్ర గ్రూప్స్ చైర్మన్ ఎర్ర చంద్ర శేఖర్ అన్నారు.జ్యోతి గార్డెన్లో జరిగిన రాఘవేంద్ర కరిమల జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టమైనా ఇష్టంతో చదివితే ఉన్నత శిఖరాలకు ఎదగవచ్చని, యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. మొదటి సంవత్సర విద్యార్థులకు ద్వితీయ సంవత్సర విద్యార్థులు హృదయపూర్వక స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర గ్రూప్స్ ఫౌండర్ ఎర్ర ప్రమీల, కరస్పాండెంట్ ఎర్ర సంపత్, డీన్ హేమలత షిండే, కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మణ్, లిటిల్ హన్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, శీల శ్రవణ్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఆత్మహత్యల నివారణపై అవగాహన కార్యక్రమం

**సమస్యలను ధైర్యంగా ఎదుర్కొంటూ సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలి**

**మంచిర్యాల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో**



**మంచిర్యాల, 10, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల, మంచిర్యాలలో జాతీయ సేవా పథకం యూనిట్--1 ఆధ్వర్యంలో గురువారం ఆత్మహత్యల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. పత్తి సునీత, వైస్ ప్రిన్సిపాల్ వహీదా, జాతీయ సేవా పథకం యూనిట్--1 సమన్వయకర్త రిజ్వానా బేగం, మానసిక శ్రేయస్సు సమన్వయకర్త డా. ఎం. జ్యోతి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. పత్తి సునీత మాట్లాడుతూ విద్యార్థులు డిప్రెషన్, ఒత్తిడి వంటి సమస్యలను ధైర్యంగా ఎదుర్కొంటూ సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు. సమస్యలు ఎదురైనప్పుడు ఇతరుల సహాయం కోరడం బలహీనత కాదని, అది ధైర్యానికి నిదర్శనమని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ వహీదా మాట్లాడుతూ, మానవ జీవితం ఎంతో విలువైనదని, ఎలాంటి సమస్య ఎదురైనా పరిష్కార మార్గాలు ఉంటాయని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టసమయంలో ఒంటరిగా ఉండకుండా కుటుంబ సభ్యులు, స్నేహితులు, అధ్యాపకులు లేదా నిపుణుల సహాయం తీసుకోవాలని సూచించారు. మానసిక శ్రేయస్సు సమన్వయకర్త డా. ఎం. జ్యోతి విద్యార్థులతో పరస్పర చర్చ నిర్వహించారు. ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యల ప్రారంభ సంకేతాలను గుర్తించడం, వాటిని నిర్లక్ష్యం చేయకుండా సమయానికి సహాయం పొందడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు.

## ఎన్ ఎస్ యు ఐ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గా సోహెల్ షా

**జన్నారం,సెప్టెంబర్10 (ప్రజాజ్యోతి)**



జన్నారం మండలానికి చెందిన యువ నాయకుడు సోహైల్ షా ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్ష పదవి వరించింది.గత కొన్ని సంవత్సరాలుగా ఎన్ ఎస్ యు ఐ లో విద్యార్థులకు ఎల్లవేళలా అండగా ఉంటూ అనేక విద్యార్థుల సమస్యల పరిష్కారంలో తనదైన ముద్ర వేసుకున్నాడు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ విద్యార్థి విభాగంలో జిల్లా అధ్యక్ష పదవి అతి కీలకమైన పదవుల్లో ఒకటని ఎన్ ఎస్ యు ఐ జాతీయ అధ్యక్షులు వినోద్ జాకర్ మరియు రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ స్వామి తెలిపారు.తనకు ఎల్లవేళలా సహకరించిన జాతీయ, రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకులకు, ముఖ్యంగా మాజీ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు, ప్రస్తుత తెలంగాణ విప్,ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట్ కు సోహైల్ షా ధన్యవాదాలు తెలిపారు.రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మరియు ఎన్ ఎస్ యు ఐ బలోపేతానికి జిల్లా నేతల సహకారంతో మరింత కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన కు పలువురు శుభాకాంక్షలు తెలియజేసారు.

## దండేపల్లి పిఆర్టియు టిఎస్ మండల కమిటీ ఏకగ్రీవం



**దండేపల్లి, సెప్టెంబరు 10(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం (పిఆర్టియు టిఎస్) మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సంఘం జిల్లా అధ్యక్షులు కొట్టే శంకర్, ప్రధాన కార్యదర్శి బచ్చా మోహన్ రావు, జిల్లా గౌరవ అధ్యక్షులు కొండు జనార్ధన్ ల సమక్షంలో ఈ ఎన్నిక సాగింది. ఎన్నికల పరిశీలకులుగా పెట్టం తిరుపతి, మహేశ్వర్లు వ్యవహరించారు.అధ్యక్షుడిగా: రావేణవేణి రవి,ప్రధాన కార్యదర్శి :మల్యాల మల్లేష్,

సహ అధ్యక్షులు: యాగండ్ల గంగన్న, జె. వసంత

ఉపాధ్యక్షులు: పోలంపల్లి రామరాజు, మల్లూరు వినోద్, బి. జయప్రద, ఎల్. వాణి

కార్యదర్శులు: ఎన్. సురేష్, యు. బుచ్చయ్య, బి. శ్రీలత, ఎల్. సాయిదీపిక ను ఎంచుకున్నారు

హక్కుల సాధనకు

**పోరాడుతాం:**

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కొట్టే శంకర్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు త్వరలోనే మెరుగైన వేతన సవరణ సాధించేందుకు సంఘం కృషి చేస్తుందన్నారు. సిపిఎస్ రద్దు చేసి పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలని, సర్వీసు నిబంధనలు, పెండింగ్ కరువు భత్యాల విడుదల, మోడల్ పాఠశాలలు మరియు కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాల ఉపాధ్యాయుల సమస్యలన్నింటినీ పరిష్కరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు అప్పాల మనోహర్, పాత రమేష్, ముత్తె వెంకటమల్లు, విజయ్ చందర్, బి. రాజన్న, తనుగుల రాజమౌళి, ఆర్. శ్రీనివాస్, ఎం. రమేష్, ప్రభాకర్, సిహెచ్. రమేష్, పొలంపల్లి శ్రీనివాస్, గట్ల శ్రీనివాస్, విశ్రాంత ఉపాధ్యాయుడు అన్నం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బూత్ స్థాయిలో సేవా సంఘటన్ కార్యక్రమాలు విజయవంతం చేయాలి

## భాజపా జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్

**మంచిర్యాల, 10, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):**ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా 25 సంవత్సరాల పాటు అందించిన సేవలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నిర్వహించనున్న సేవా సంఘటన్ కార్యక్రమాలను ప్రతి బూత్ స్థాయిలో విజయవంతం చేయాలని భాజపా జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు. మంచిర్యాల జిల్లా భాజపా కార్యాలయంలో కార్యక్రమ కన్వీనర్ పట్టి కృష్ణ అధ్యక్షతన గురువారం నిర్వహించిన వర్క్‌షాప్‌లో నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశ అభివృద్ధి కోసం నరేంద్ర మోదీ అందిస్తున్న సేవలు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. మోదీ 25 సంవత్సరాల సేవ, అంకితభావం, దేశాభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యత అని తెలిపారు. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు జాతీయ పార్టీ సూచించిన తొమ్మిది కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి బూత్ పరిధిలో కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఇళ్లలో నరేంద్ర మోదీని ఆశీర్వదిస్తూ 'ఆశీస్సుల దీపం' కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. అదేవిధంగా అంగన్‌వాడీ



కార్యకర్తలను మండల, జిల్లా స్థాయిలో సన్మానించాలని సూచించారు 'కోటి పిల్లల కలలు', 'మార్పు కథ', 'నమో సేవా గాథ' వంటి కార్యక్రమాలతో పాటు రక్తదాన శిబిరాలు, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలను పెద్ద ఎత్తున నిర్వహించి ప్రధాని నరేంద్ర మోదీ సాధించిన జయాలను ప్రజలకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుర్గమ్మ అశోక్, మీడియా ప్యానెల్ ఇన్‌చార్జి తుల ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు కమలాకర్ రావు, జిల్లా కార్యదర్శులు రాచర్ల సంతోష్, వైద్య శ్రీధర్, జిల్లా కార్యక్రమ కన్వీనర్లు కార్పొరేటర్ కస్తూరి నాగరాజు, ఏతం శివకృష్ణ, శిరీష, మహిళా మోర్చా అధ్యక్షురాలు పచ్చ స్వప్న రాణి, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సరండిలో అంగరంగ వైభవంగా పోలాల అమావాస్య

### పశువులను అలంకరించి పూజించిన రైతన్నలు

### రైతు బిడ్డ మొహార్లే కిషన్ (చిన్న)

**ఆసిఫాబాద్ ఆర్సీ, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి: మండలంలోని సరండి గ్రామంలో పోలాల అమావాస్య పండుగను రైతులు అంగరంగ వైభవంగా, సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. వ్యవసాయంలో రైతులకు తోడుగా నిలిచే పశువులను ప్రత్యేకంగా గౌరవిస్తూ పండుగ సందర్భంగా పూజలు నిర్వహించారు. ఉదయాన్నే రైతులు తమ పశువులను నీళ్లతో శుభ్రంగా కడిగి, వాటిని అందంగా అలంకరించి పసుపు, కుంకుమలు పెట్టి, పూలమాలలు వేసి భక్తిశ్రద్ధలతో పూజించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన రైతు బిడ్డ మొహార్లే కిషన్ (చిన్న) మాట్లాడుతూ.. పోలాల అమావాస్య పండుగ రైతుల జీవితంతో ముడిపడిన గొప్ప సంప్రదాయమని అన్నారు. రైతన్నకు పశువులు కేవలం మూగజీవాలు మాత్రమే కాకుండా వ్యవసాయ పనుల్లో తమకు అండగా నిలిచే కుటుంబ సభ్యుల్లాంటివని పేర్కొన్నారు. ఏడాది పొడవునా పొలాల్లో రైతులతో కలిసి కష్టపడే పశువులకు ఒకరోజు ప్రత్యేకంగా పూజలు చేసి గౌరవించడం మన పల్లె సంస్కృతిలో ఎంతో గొప్ప విషయమని తెలిపారు. పూర్వకాలం నుంచి గ్రామీణ ప్రాంతాల్లో పోలాల అమావాస్యను ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారని, మారుతున్న కాలంలో కూడా ఇలాంటి పండుగల ద్వారా మన సంప్రదాయాలు, వ్యవసాయ సంస్కృతి, పశువుల పట్ల ఉన్న ప్రేమను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పశువులు ఆరోగ్యంగా ఉండాలని, రైతుల పంటలు సమృద్ధిగా పండాలని, ప్రతి రైతు కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు కిషన్ (చిన్న) తెలిపారు. పండుగ సందర్భంగా రైతులు తమ పశువులను వివిధ



రకాలుగా అలంకరించడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. చిన్నారులు, మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొని వేడుకలను తిలకించారు. పశువులకు పూజలు నిర్వహించి వాటికి నైవేద్యాలు సమర్పించారు. రైతన్నల కష్టానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగను గ్రామస్తులు ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. పోలాల అమావాస్య సందర్భంగా సరండి గ్రామంలో కనిపించిన పల్లె వాతావరణం, రైతులు పశువుల మధ్య ఉన్న అనుబంధాన్ని ప్రతిబింబించింది. వ్యవసాయం అభివృద్ధి చెందాలని, రైతన్నలు సంతోషంగా ఉండాలని, గ్రామాల్లో పాడిపంటలు సమృద్ధిగా పండాలని రైతులు ఆకాంక్షించారు.

## చాకలి ఐలమ్మకు ఘన నివాళి

**దండేపల్లి, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చిట్యాల (చాకలి) ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని దండేపల్లి మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా రజక సంఘం అధ్యక్షుడు కట్కూరి రాజన్న, మండల అధ్యక్షుడు పుట్టపాక



తిరుపతి మాట్లాడుతూ.. నాడు భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా ఐలమ్మ జరిపిన పోరాటం చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోతుందన్నారు. ఆమె చూపిన పోరాట పటిమ, ధైర్యం నేటితరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు ఆయిల్ల తిరుపతి, అల్వాల సత్తయ్య, మందపెల్లి వెంకటేష్, కొడపర్తి గంగాధర్, దొమ్మాటి వెంకటేష్, గుడికందుల భాస్కర్, తాడూరి రమేష్, పుట్టపాక మహేందర్, నగేష్, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సారంగాపూర్, వంజర్ గ్రామాల్లో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు





**సారంగాపూర్, సెప్టెంబర్ 10, ప్రజా జ్యోతి:** సారంగాపూర్ మండలంలోని సారంగాపూర్, వంజర్ గ్రామాల్లో వీరనారి చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి వేడుకలను రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. రజకుల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని రజక సంఘం నాయకులు పేర్కొన్నారు. ఆమె ఆశయాలను నేటి తరానికి తెలియజేస్తూ, సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాల్లో రజక సంఘం నాయకులు మునిమానకాల లక్ష్మణ్, సారంగాపూర్ సర్పంచ్ కూనేరు భూమన్న ఉపసర్పంచ్ అయిరా కృష్ణారెడ్డి,దని సర్పంచ్ బడి పోతన్న,మాజీ ఆత్మ డైరెక్టర్ మహేష్ యాదవ్, సత్యం ఇర్గదిండ్ల,కుర్మ మల్లేష్, వార్డ్ సభ్యులు పిల్ల సంతోష్, నరేష్, కుర్ర నవీన్, కిషన్, రవితేజ, గంగేష్, శ్రీను, వంజర్ రజక సంఘం నాయకులు రవి, లక్ష్మణ్, శ్రీనివాస్, సురేష్, రాజన్నతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఐలమ్మ స్ఫూర్తితో.. భూ సమరానికి సిద్ధం కావాలి

## ప్రజల భూములను కార్పొరేట్‌లకు కట్టబెట్టే కుట్రలను అడ్డుకోవాలి: సీపీఎం




**ఆసిఫాబాద్, సెప్టెంబరు 10 ప్రజా జ్యోతి** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి వీరనారి చిట్యాల ఐలమ్మ ఊపిరి పోశారని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట శ్రీనివాస్, దుర్గం దినకర్ అన్నారు. ఐలమ్మ 41వ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక సీపీఎం కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాం పాలనలో దేశ్‌ముఖ్‌ల ఆగడాలకు వ్యతిరేకంగా ఐలమ్మ తన పంటను దక్కించుకునేందుకు కమ్యూనిస్టు నాయకుల సహకారంతో విసునూరు దేశ్‌ముఖ్ రామచంద్రరావుపై పోరాడారని తెలిపారు. ఐలమ్మ పోరాటం స్ఫూర్తితో ప్రజలు పెద్దఎత్తున ఉద్యమంలోకి వచ్చారని పేర్కొన్నారు. భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఆమె కీలక పాత్ర పోషించారని అన్నారు.నాడు దేశ్‌ముఖ్‌ల నుంచి భూముల కోసం పోరాడిన ఐలమ్మ స్ఫూర్తి నేడు కూడా అవసరమని అన్నారు. ప్రభుత్వం నిషేధిత భూముల పేరుతో ప్రజల భూములను స్వాధీనం చేసుకుని కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. భూ సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఐలమ్మ స్ఫూర్తితో ప్రజలు పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జె. రాజేందర్, గెడెం టీకానంద్, మాలాశ్రీ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కుమారిలో ఘనంగా పొలాల పండుగ



**నేరడిగొండ సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):** మండలంలోని కుమారి గ్రామంలో పొలాల అమావాస్య పండుగను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది ఆనవాయితీగా గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, యువకులు, చిన్నారులు, మహిళలు, గ్రామ ప్రజలంతా కలిసి సంప్రదాయబద్ధంగా పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. డప్పుల చప్పుళ్లు, భాజా భజంత్రీల నడుమ గ్రామంలో పండుగ సందడి నెలకొంది. పండుగలో భాగంగా ముందుగా గ్రామ పెద్దకాపు బందారి వెంకటరమణ చేతుల మీదుగా తోరణాన్ని తెంపిన అనంతరం హనుమాన్ మందిరం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం బసవన్నలకు పూజలు చేసి నైవేద్యాలను సమర్పించారు. గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొని తమ ఆచార సంప్రదాయాలను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఉప సర్పంచ్ ఆడెపు రవి, పిఏసిఎస్ చైర్మన్ మందుల రమేష్, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు, యువకులు, చిన్నారులు, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నర్సాపూర్ (బి) ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి





## జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**ఉట్నూర్, సెప్టెంబర్ 10, (ప్రజా జ్యోతి )** నర్సాపూర్ (బి) గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే దుకు అన్ని చర్యలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. ఉట్నూరు మండలంలోని నర్సాపూర్ (బి) గ్రామంలో గురువారం ఆయన విస్తృతంగా పర్యటించారు. గ్రామంలో నిర్మిస్తున్న ఇం దిరమ్మ ఇళ్లను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలతో గడువులో గా పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని సూచించా రు. గ్రామంలో రెడ్కో ఆధ్వర్యంలో జరుగు తున్న సోలార్ ప్లాంటేషన్ సర్వే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించడంలో భాగంగా సోలార్‌ప్లాంట్ల ఏర్పాటు కు అనుకూలమైన స్థలాలను అధికారులను అడిగి తెలు సు కున్నారు అనంతరం స్థా నిక ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి, స్టోర్ రూమ్, వంటగదిని పరిశీ లించారు. విద్యార్థులకు అందించే భోజన నాణ్యతపై ఆరా తీసి, నిల్వ ఉంచిన సరుకులను తనిఖీ చేశా రు. విద్యార్థులకు ఎల్లప్పుడూ పౌష్టికాహారాన్ని అందించాల ని, ఆహార పదార్థాల నిల్వలోని రక్షణ్యం వహిస్తే సహించేది లేదని స్ప ష్టం చేశా రు. ఈ పర్యటనలో సబ్ కలెక్టర్ కే. ప ణయ్ కుమార్, తహసీల్దార్ రఘునాథ్‌రావు, మండల స్థాయి అధికారులు, రెడ్కో ప్రతినిధులు శ్రీనివాస్, హౌ సింగ్, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు, తదితరు పాల్గొన్నారు.

## నారాయణపూర్ గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**రెబ్బెన సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి** నారాయణపూర్ గ్రామానికి చెందిన తనకు సువర్ణకు, ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ (సీఎం ఆర్ ఎఫ్ ) కింద మంజూరైన 41, 500 ( రూపాయలు ) చెక్కును లబ్ధిదారునికి అందజేశారు, ఈ సందర్భంగా ఆర్టిఏ మెంబర్ లావు డ్య రమేష్, మాట్లాడుతూ ప్రజలు అనారోగ్యం మరియు ఇతర అత్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వం అందిస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ సద్వినియోగము చేసుకోవాలని సూచించారు, ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని వారు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో రెబ్బెన మండల కాంగ్రెస్ నాయకులు వనమాల మురళి గంటుమేర, సోనాలి సంతోష్ బాబు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లె రాజేశ్వరరావు. వెంకట్ రెడ్డి. నారాయణపూర్ గ్రామం కాంగ్రెస్ నాయకులు గజ్జల సాయికుమార్. పి రాజా పి.ప్రభాకర్, పల్లె గోపాల్,పల్లె శ్రీనివాస్, ముద్దం నారాయణ, గోళం రమేష్, ఇందూరి తిరుపతి, గోళం సత్యనారాయణ, బప్ప పరిషగౌడ్ తదితరులు పాల్గొన్నారు లబ్ధిదారులు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కి, జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు బుగ్గిరాల విశ్వప్రసాద్ కి, మాజీ ఎమ్మెల్యే మాత్రం సక్కు కృతజ్ఞతలు తెలిపారు

## బాసర లో ఘనంగా పొలాల అమావాస్య వేడుకలు



**బాసర, సెప్టెంబర్ 10 ( ప్రజా జ్యోతి )** బాసర మండల కేంద్రంలో పొలాల అమావాస్య పండుగను గురువారం రైతులు, గ్రామస్తులు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. శ్రావణ మాస ముగింపును సూచించే ఈ పండుగ, తమకు ఏడాది పొడవునా వ్యవసాయ పనుల్లో తోడుగా నిలిచే కాడెద్దుల పట్ల కృతజ్ఞతను చాటుకునే అద్భుతమైన సంప్రదాయం. పండుగ రోజున, రైతన్నలు ఉదయాన్నే ఎడ్లను వాగులు, చెరువుల వద్దకు తోసుకెళ్లి శుభ్రంగా స్నానం చేయించారు. అనంతరం, వాటికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కొమ్ములకు రంగులు వేసి, పూల మాలలు, జూళ్లు, రంగుల ముక్కుతాళ్లతో అందంగా ముస్తాబు చేశారు. అలంకరించిన ఎడ్లను డప్పు చప్పుళ్లు, మంగళవాయి ద్యాలతో గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయానికి ఊరేగింపు గా తీసుకెళ్లి, ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేయించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, బసవన్నలకు నైవేద్యంగా పూర్ణం బూరెలను సమర్పించి, కుటుంబ సభ్యులతో కలిసి పండుగ భోజనాలను ఆస్వాదించారు. ఈ వేడుకలతో బాసర గ్రామం పండుగ వాతావరణంతో కన్నులపండువగా మారింది.

## చీకటికి చెక్.. వెలుగుల బాటలో 1వ వార్డు

ప్రజా భద్రతకు ప్రాధాన్యం.. స్ట్రీట్ లైట్ల ఏర్పాటుకు కౌన్సిలర్ చొరవ



**ఆసిఫాబాద్, సెప్టెంబరు 10 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ మునిసిపల్ పరిధిలో నీ 1వ వార్డులో చీకటి సమస్యకు చెక్ పెట్టేందుకు కౌన్సిలర్ జాడి వినోద్‌కుమార్ చొరవ తీసుకున్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా వార్డులో స్ట్రీట్ లైట్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. రాత్రి వేళల్లో చీకటి కారణంగా ప్రజలు, వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి లైట్లు ఏర్పాటు చేయిస్తున్నారు.స్ట్రీట్ లైట్ల ఏర్పాటుతో రాత్రివేళల్లో రాకపోకలు సులభతరం కావడంతో పాటు ప్రజల భద్రతకు మరింత భరోసా కలగనుంది. వార్డులో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించేందుకు కౌన్సిలర్ కృషి చేస్తున్నారని స్థానికులు పేర్కొన్నారు. ప్రజల సమ స్యనే తన సమస్యగా భావిస్తూ 1వ వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని కౌన్సిలర్ జాడి వినోద్‌కుమార్ తెలిపారు.

## శ్రీరాంపూర్ ఏరియాలో ఉత్సాహంగా లాన్ టెన్నిస్ పోటీలు



**మంచిర్యాల, 10, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ శ్రీరాంపూర్ ఏరియాలో వర్క్‌పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్ విభాగాల క్రీడా పోటీల్లో భాగంగా గురువారం లాన్ టెన్నిస్ పోటీలు ఉత్సాహంగా జరిగాయి. ఈ పోటీల్లో నాలుగు గ్రూపులు పాల్గొనగా, ఒక్కో గ్రూపు నుంచి ఎనిమిది మంది చొప్పున మొత్తం 32 మంది క్రీడాకారులు పోటీపడ్డారు. హోరాహోరీగా సాగిన పోటీల్లో సాధిక్ పాషా, నక్క శ్రీనివాస్, బాలకృష్ణ, నాగరాజు విజేత లుగా నిలిచారు. వర్క్‌పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ గౌరవ కార్యదర్శి పాల్ సృజన్ సారథ్యంలో పోటీలు నిర్వహించా రు. స్పోర్ట్స్ సూపర్‌వైజర్ చాట్ల అశోక్, కోఆర్డినేటర్ తోట సురేష్, జనరల్ కెప్టెన్ సకినాల నర్సయ్య పర్యవేక్షణలో క్రీడా పోటీలు విజయవంతంగా జరిగాయి. ఇదిలా ఉండగా శుక్రవారం కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## ఉగ్రి గ్రామంలో ఘనంగా పొలాల అమావాస్య వేడుకలు



**అదిలాబాద్ టౌన్, సెప్టెంబర్ 10 ( ప్రజా జ్యోతి )**ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలంలోని ఉగ్రి గ్రామంలో పొలాల అమావాస్య పండుగను గురువారం రైతులు, గ్రామస్తులు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. శ్రావణ మాస ముగింపును సూచించే ఈ పండుగ, తమకు ఏడాది పొడవునా వ్యవసాయ పనుల్లో తోడుగా నిలిచే కాడెద్దుల పట్ల కృతజ్ఞతను చాటుకునే అద్భుతమైన సంప్రదాయం. పండుగ రోజున, రైతన్నలు ఉదయాన్నే ఎద్దును వాగులు, చెరువుల వద్దకు తోసుకెళ్లి శుభ్రంగా స్నానం చేయించారు. అనంతరం, వాటికి ప్రత్యేక పూజలు నిర్వ హించి, కొమ్ములకు రంగులు వేసి, పూలమాలలు, జూళ్లు, రంగు ల ముక్కుతాళ్లతో అందంగా ముస్తాబు చేశారు. అలంకరించిన ఎద్దను డప్పు చప్పుళ్లు, మంగళవాయిద్యాలతో గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయానికి ఊరేగింపుగా తీసుకెళ్లి, ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేయించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, బసవన్నలకు నైవేద్యంగా పూర్ణం బూరెలను సమర్పించి, కుటుంబ సభ్యులతో కలిసి పండుగ భోజనాలను ఆస్వాదించారు. ఈ వేడుకలతో ఉగ్రి గ్రామం పండుగ వాతావరణంతో కన్నులపండువగా మారింది.

# లోక్ అదాలత్‌తో వివాదాలకు త్వరిత పరిష్కారం

రాజీయే రాజమార్గం.. మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

జిల్లా ఎస్పీ నితికా పంత్



**ఆసిఫాబాద్ ఆర్సీ, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):** జాతీయ మెగా లోక్ అదాలత్‌ను ఈ నెల 12వ తేదీ శనివారం నిర్వహించనున్న నేపథ్యంలో ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ నితికా పంత్ ఒక మీడియా ప్రకటనలో కోరారు. వివిధ కారణాలతో న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న రాజీ పడదగిన కేసులను ఇరువర్గాల పరస్పర అంగీకారంతో త్వరితగతిన పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ మంచి వేదికగా నిలుస్తుందని ఆమె తెలిపారు. లోక్ అదాలత్‌లో రాజీ పడదగిన కేసులను ఇరువర్గాల సమ్మతితో పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని ఎస్పీ పేర్కొన్నారు. క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన వివాదాలు, కుటుంబ మరియు వైవాహిక జీవితానికి సంబంధించిన సమస్యలు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం కేసులు, చెక్ బౌన్స్ కేసులు తదితర రాజీ పడదగిన వివాదాలను పరిష్కరించుకునేందుకు ప్రజలు ముందుకు రావాలని సూచించారు. చాలా సందర్భాల్లో చిన్న చిన్న విషయాలు వివాదాలుగా మారి ఇరువర్గాల మధ్య మనస్పర్థలకు దారితీస్తున్నాయని, ఆ వివాదాలను మరింత పెద్దవిగా చేసుకుని సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరగడం వల్ల సమయం, ధనం వృథా కావడంతో పాటు కుటుంబ సభ్యులు కూడా ఇబ్బందులకు గురవుతారని ఎస్పీ తెలిపారు. పరస్పర చర్చలు, అవగాహన, రాజీ ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉన్నప్పుడు కక్షలు, విభేదాలను కొనసాగించకుండా లోక్ అదాలత్‌ను ఆశ్రయించాలని సూచించారు. రాజీయే రాజమార్గం అనే భావనతో న్యాయశాఖ ప్రజలకు అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆమె కోరారు. పరస్పర అంగీకారంతో వివాదాలను పరిష్కరించుకోవడం ద్వారా ఇరువర్గాలకు సమయం ఆదా కావడంతో పాటు అనవసరమైన న్యాయపరమైన ఖర్చులు తగ్గుతాయని తెలిపారు. ముఖ్యంగా కుటుంబాలు, బంధుత్వాలు, సామాజిక సంబంధాలు దెబ్బతినకుండా స్నేహపూర్వక వాతావరణంలో సమస్యలకు పరిష్కారం లభించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలోని పోలీసు అధికారులు, కోర్టు విధులు నిర్వహించే పోలీసు సిబ్బంది రాజీ పడదగిన కేసులను గుర్తించి సంబంధిత ఇరువర్గాలతో మాట్లాడి అవగాహన కల్పిస్తారని ఎస్పీ తెలిపారు. కేసుల విషయంలో ఇరువర్గాల మధ్య రాజీకి అవకాశం ఉన్నట్లయితే సంబంధిత పోలీసు అధికారులను సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని సూచించారు. ప్రజలకు న్యాయం సులభంగా, త్వరితగతిన అందేలా న్యాయవ్యవస్థ అందిస్తున్న అవకాశాలను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉందని ఎస్పీ పేర్కొన్నారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న రాజీ పడదగిన కేసుల పరిష్కారానికి మెగా లోక్ అదాలత్ ఒక మంచి అవకాశమని తెలిపారు. వివాదాల కారణంగా ఇబ్బందులు పడుతున్న బాధితులు, కేసుల్లో ఉన్న ఇరువర్గాలు పరస్పర అవగాహనతో ముందుకు వచ్చి ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని జిల్లా ఎస్పీ నితికా పంత్ విజ్ఞప్తి చేశారు. చిన్నపాటి వివాదాలు భవిష్యత్తులో పెద్ద సమస్యలుగా మారకుండా సకాలంలో పరిష్కరించుకోవడం ద్వారా ప్రశాంతమైన వాతావరణాన్ని నెలకొల్పవచ్చని ఆమె తెలిపారు. ప్రజల మధ్య స్నేహపూర్వక సంబంధాలు కొనసాగించేందుకు, వివాదాలకు త్వరిత పరిష్కారం చూపేందుకు మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ కోరారు.జర్నలిస్ట్ కృష్ణపల్లిసురేష్.

## సిరికొండ లో ఘనంగా పొలాల అమావాస్య వేడుకలు



**సిరికొండ, సెప్టెంబర్ 10 ( ప్రజా జ్యోతి )** ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండల కేంద్రంలో పొలాల అమావాస్య పండుగను గురువారం రైతులు, గ్రామస్తులు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. శ్రావణ మాస ముగింపును సూచించే ఈ పండుగ, తమకు ఏడాది పొడవునా వ్యవసాయ పనుల్లో తోడుగా నిలిచే కాడెద్దుల పట్ల కృతజ్ఞతను చాటుకునే అద్భుతమైన సంప్రదాయం.పండుగ రోజున, రైతన్నలు ఉదయాన్నే ఎద్దను వాగులు, చెరువుల వద్దకు తోసుకెళ్లి శుభ్రంగా స్నానం చేయించారు. అనంతరం, వాటికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కొమ్ములకు రంగులు వేసి, పూలమాలలు, జూళ్లు, రంగుల ముక్కుతాళ్లతో అందంగా ముస్తాబు చేశారు. అలంకరించిన ఎద్దను డప్పు చప్పుళ్లు, మంగళవాయిద్యాలతో గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయానికి ఊరేగింపుగా తీసుకెళ్లి, ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేయించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, బసవన్నలకు నైవేద్యంగా పూర్ణం బూరెలను సమర్పించి, కుటుంబ సభ్యులతో కలిసి పండుగ భోజనాలను ఆస్వాదించారు. ఈ వేడుకలతో సిరికొండ గ్రామం పండుగ వాతావరణంతో కన్నులపండువగా మారింది.

## ఎల్లమ్మ తల్లి, భవాని మాత జాతరకు భక్తకోటికి స్వాగతం

మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు సెల్వట్కార్ పెంటు



**ఆసిఫాబాద్ ఆర్సీ, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం సరండి గ్రామపంచాయతీ శివారులోని ఎత్తైన గుట్టపై కొలువుదీరిన ఎల్లమ్మ తల్లి, భవాని మాత జాతర మహోత్సవానికి శుక్రవారం తరలివచ్చే భక్తకోటి జనులకు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు సెల్వట్కార్ పెంటు స్వాగతం సుస్వాగతం తెలిపారు. పోలాల అమావాస్య అయిన మరుసటి రోజు ఎంతో ఘనంగా, అంగరంగ వైభవంగా జరిగే ఈ జాతర మహోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవాలని ఆయన కోరారు. సరండి గ్రామపంచాయతీ శివారులోని గుట్టపై వెలసిన ఎల్లమ్మ తల్లి, భవాని మాతకు ఎంతో చరిత్ర, ప్రత్యేకమైన ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉందని సెల్వట్కార్ పెంటు అన్నారు. ప్రతి సంవత్సరం జాతర సందర్భంగా సుదూర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. భక్తుల నమ్మకానికి, విశ్వాసానికి ప్రతీకగా ఈ జాతర కొనసాగుతోందని అన్నారు. శుక్రవారం జరిగే జాతర మహోత్సవం సందర్భంగా గుట్ట ప్రాంతమంతా భక్త జన సంద్రంగా మారనుందని, ఎత్తైన గుట్టపై ఉన్న ఎల్లమ్మ తల్లి, భవాని మాత మందిరం భక్తులతో కిటకిటలాడనుందని పేర్కొన్నారు. తెల్లవారుజాము నుంచే భక్తులు కుటుంబ సమేతంగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకోనున్నారని తెలిపారు. జాతర ప్రాంగణంలో భక్తి వాతావరణం నెలకొని ఆధ్యాత్మిక శోభ సంతరించుకోనుందని అన్నారు. సుదూర ప్రాంతాల నుంచి జాతరకు వచ్చే భక్తజనులందరూ కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతంగా అమ్మవారిని దర్శించుకోవాలని సెల్వట్కార్ పెంటు కోరారు. ఎల్లమ్మ తల్లి, భవాని మాతకు తమ మొక్కులు చెల్లించుకుని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. జాతర మహోత్సవాన్ని కుటుంబాలతో కలిసి ఆనందదాయకంగా తిలకిస్తూ భక్తిశ్రద్ధలతో ఉత్సవంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. పోలాల అమావాస్య అనంతరం జరిగే ఈ పవిత్ర జాతరకు రైతులు, మహిళలు, యువత, చిన్నారులు, వృద్ధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకోవడం విశేషమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తరతరాలుగా కొనసాగుతున్న ఇలాంటి ఆధ్యాత్మిక సంప్ర దాయాలు ప్రజల్లో భక్తిభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని తెలి పారు. జాతర సందర్భంగా బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు ఒకచోట చేరి ఆనందంగా గడపడం ద్వారా గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలు మరింత బలపడతాయని పేర్కొన్నారు. జాతరకు వచ్చే ప్రతి భక్తుడికి ఎల్లమ్మ తల్లి, భవాని మాత దీవెనలు లభించాలని, ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆయన కోరారు. భక్తుల కోరికలు నెరవేరి కుటుంబాల్లో శాంతి, సంతోషం, ఆయురారోగ్యాలు నెలకొనాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. జాతరకు తరలివచ్చే భక్తులందరికీ మరోసారి హృదయపూర్వక స్వాగతం సుస్వాగతం పలుకుతున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు సెల్వట్కార్ పెంటు తెలిపారు.

# పుష్కరాల పనులన్నీ శాఖల సమన్వయంతో చేపట్టాలి

### గడువులోగా పనులు పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

### బాసరలో పుష్కరాల పనులపై జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి అధికారులతో సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్





**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 10 ,( ప్రజాజ్యోతి ).** గోదావరి పుష్కరాల పనులన్నీ శాఖల మధ్య సమన్వయంతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జిల్లా ఎస్పీ జానకి షర్మిల తో కలిసి బాసర ఈవో కార్యాలయంలో గోదావరి పుష్కరాల పనులపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బాసరలో పుష్కరాలకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు, వీఐపీ, వీవీఐపీ భక్తులకు ప్రత్యేకంగా పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. పుష్కరాల నిర్వహణ, భక్తుల రద్దీ నియంత్రణ, సంఖ్య లెక్కింపు అంశాల్లో ఏఐ సాంకేతిక పరిజ్ఞానం వినియోగించాలన్నారు. చేపట్టే పనులను సంబంధిత ఇంజినీరింగ్ శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. పనులన్నీ నాణ్యవంతంగా ఉండాలని స్పష్టం చేశారు. భక్తుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. భక్తుల రద్దీ మేరకు తగినన్ని ఆర్టీసీ బస్సులు నడపాలని వివరించారు. పార్కింగ్, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. తగినన్ని మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, త్రాగునీటి వసతి కల్పించాలని చెప్పారు. హెలిప్యాడ్ ఏర్పాటు చేయాలని తెలిపారు.జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, పుష్కరాలకు వచ్చే భక్తులకు తగిన భద్రత కల్పిస్తామని అన్నారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయంతో ఉండి, భక్తులకు ఇబ్బందులు లేకుండా పోలీసు శాఖ తరపున సహకారం అందిస్తామన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, కేంద్రీకృత విధానం ద్వారా నిఘా ఉంచుతామని అన్నారు. సీసీ కెమెరాల సహాయంతో భక్తుల భద్రతను పర్యవేక్షిస్తామని తెలిపారు. తగినంత మంది పోలీసు సిబ్బందిని పుష్కరాలకు కేటాయిస్తామని ఎస్పీ అన్నారు.ఈ సమావేశంలో ఆర్ అండ్ బి, ఆర్డబ్ల్యుఎస్, పంచాయితీరాజ్, నీటిపారుదల శాఖల ఈఈ లు సుభాష్, సందీప్, శంకరయ్య, అనిల్, ఆలయ ఈవో అంజనా దేవి, తహసిల్దార్ పవన్ చంద్ర, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద రహిత ఉత్పత్తే లక్ష్యం

### కేకే ఓసీ మేనేజర్ మధుసూదన్.




**మందమర్రి, సెప్టెంబర్ 10( ప్రజాజ్యోతి ):** ప్రతి ఉద్యోగి, అధికారి క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రమాద రహిత ఉత్పత్తి లక్ష్యంగా పనిచేయాలని కేకే ఓసీ మేనేజర్ మధుసూదన్ సూచించారు. గురువారం కేకే ఓసీలో ఉద్యోగులు, అధికారులతో మాట్లాడారు. రక్షణ సూత్రాలను పాటించకపోవడం, విధుల్లో నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. చిన్నపాటి పొరపాట్లే ప్రమాదాలకు దారితీస్తాయని, పని ప్రదేశాల్లో పటిష్ఠ పర్యవేక్షణ ఉండాలని సూచించారు. 2026--27 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించి కేకే ఓసీ సింగరేణిలో సరికొత్త రికార్డు సాధించాలని ఆకాంక్షించారు. బొగ్గు నాణ్యత ప్రమాణాలను తప్పక పాటించాలన్నారు. ఓసీలోని సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో ఉద్యోగులు మేనేజర్‌ను పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో యూనియన్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆర్నకొండ అంజనేయులు, ఫిట్ కార్యదర్శి నూనె సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర వేళల్లో సీపీఆర్ ప్రాణదాత.



**మందమర్రి, సెప్టెంబర్ 10(ప్రజాజ్యోతి ):** కాసిపేట–1 ఇంక్లైన్‌లో అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడేందుకు ఉపయోగపడే కార్డియోపల్మనరీ రిసిసిటేషన్ (సీపీఆర్)పై ఉద్యోగులు, అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రెస్క్యూ ఇన్‌చార్జి రామ్‌మోహన్ ఆధ్వర్యంలో రెస్క్యూ బృందం సీపీఆర్ విధానాన్ని ప్రాక్టికల్‌గా వివరించింది.బాధితుడి పరిస్థితిని గుర్తించడం, ఛాతీపై కంప్రెషన్లు చేయడం, అత్యవసర సమయంలో తీసుకోవాల్సిన చర్యలను బృందం ప్రదర్శన ద్వారా వివరించింది. అనంతరం ఉద్యోగులు, అధికారులు స్వయంగా సీపీఆర్ చేస్తూ హ్యాండ్స్–ఆన్ శిక్షణ పొందారు.ఈ సందర్భంగా మేనేజర్ డి. సతీష్ మాట్లాడుతూ గనుల్లో భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. అత్యవసర సమయంలో వైద్య సాయం అందేలోపు సీపీఆర్‌ను సకాలంలో, సరైన విధంగా అందించడం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఉద్యోగి ప్రాణరక్షణ నైపుణ్యాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేనేజర్ వెంకటేష్, సేఫ్టీ ఆఫీసర్ సురేష్, ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ వి. రాజేందర్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## రజక సంఘం వారి ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 41 వర్ధంతి...



**తాండూర్ సెప్టెంబర్ 10 ప్రజాజ్యోతి** తాండూర్ మండల కేంద్రం లోని ఐబిలో గురువారం రోజున రజక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు పెండ్యాల శ్రీనివాస్ ,మండల అధ్యక్షులు తాండూరి సురేష్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 41 వర్ధంతి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల నాయకులు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ల అర్పించారు ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు రజక సంఘం మండల ఉపాధ్యక్షులు చంద్రగిరి విగ్నేష్, ప్రధాన కార్యదర్శి చంద్రగిరి సాంబయ్య, కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరంగిశంకర్ ఎండి ఇసా తాండూర్ గ్రామ సర్పంచ్ ముడిమడుగుల సురేష్ మాజీ జెడ్పిటిసి సాలిగామా బానాయ్యా నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## సోనాలో ఘనంగా పోలాల పండగ వేడుకలు



**సోనాల, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):**సోనాల మండల కేంద్రంలో గురువారం పోలాల అమవాస్య వేడుకలు అత్యంత వైభవంగా, కన్నులపండువగా జరిగాయి. ఏడాదంతా తమతో పాటు వ్యవసాయ పనుల్లో శ్రమిస్తూ, పాడిపంటల వృద్ధికి తోడ్పడే బసవన్నలకు రైతులు భక్తిశ్రద్ధలతో పూజించుకున్నారు. సాయం త్రం వేళ గ్రామంలోని హనుమాన్ ఆలయం వద్ద డప్పు చప్పుళ్ల మధ్య రైతులు ఎడ్లను ఊరేగించారు. రైతులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో సోనాల గ్రామంలో పండుగ వాతా వరణం నెలకొంది.

## ఎస్ఐఆర్ ప్రక్రియకు ప్రజలు సహకరించాలి

**ఎస్ఐఆర్ నోటీసుల పంపిణీ వేగవంతం ఏ ఈ ఆర్ ఓ సుజాత**



**ఖానాపూర్ సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి )** మండల పరిధి లో ఎస్ఐఆర్ ప్రక్రియను వేగ వంతం చేసినట్లు తహసీల్దార్, ఏఈఆర్ఓ సుజాత తెలిపారు. మండలంలో మొత్తం 11,549 మందికి నోటీసులు జారీ కాగా, ఇప్పటివరకు 9,950 నోటీసులు పంపిణీ చేశామని, మరో 1,599 మందికి అందించాల్సి ఉందన్నారు. ఐదుగురు సూపర్‌వైజర్లు, 50 మంది బీఎల్‌వోలతో ప్రక్రియ కొనసాగుతోందని, ప్రజలు అధికారులకు సహకరించా లని కోరారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన విచారణ ప్రక్రియను అసిస్టెంట్ ఏఈఆర్ఓ, మున్సిపల్ కమిషనర్ టి. సుందర్‌సింగ్‌తో కలిసి తహసీల్దార్ పరిశీలించారు. ప్రతిరోజూ తేదీల వారీగా విచారణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షోయబ్ తదితరులు పాల్గొన్నారు.

## సాఫ్ట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు చించోలి పాఠశాల విద్యార్థులు ఎంపిక




**సారంగాపూర్, సెప్టెంబర్ 10, ప్రజా జ్యోతి:** చించోలి (బి) గ్రామంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ బాయ్స్--1 విద్యార్థులు క్రీడారంగంలో సత్తా చాటారు. పాఠశాలకు చెందిన షేక్ ఫర్హాన్, మహమ్మద్ అహ్మద్ ఖాన్ సబ్‌జూనియర్ విభాగంలో రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ జట్టుకు ఎంపికయ్యారు.నిర్మల్ జిల్లాలో నిర్వహించిన జిల్లా స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఈ ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక య్యారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో వారు పాల్గొననున్నారు.ఇద్దరు విద్యార్థు లు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పాఠశాల, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలిచింది. విద్యార్థుల్లోని క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన ఫిజికల్ డైరెక్టర్ బి. సురేశ్, పీఈటీ ఎం.డి. అజర్ హుస్సేన్‌ను అభినందించారు.ఈ సందర్భం గా పాఠశాల ప్రిన్సిపల్ వి. మహేశ్, కోఆర్డినేటర్ షాకీర్ అహ్మద్ విద్యార్థులను అభినందించి, రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబ రిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి

**సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి**




**ఖానాపూర్ సెప్టెంబర్ 10( ప్రజా జ్యోతి )** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతిని సీపీఐ(ఎం), ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం ఖానాపూర్ ఐబీలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దుర్గం నూతన్‌కుమార్ మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ 41వ వర్ధంతిని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ఐలమ్మను స్మరించుకోవడం అంటే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని గుర్తుచేసుకోవడమేనన్నారు. దొరల దోపిడీ, అణచివేత, నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా భూమి, భుక్తి, విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిగిందన్నారు. అయితే కొందరు ఈ పోరాటాన్ని పక్కదోవ పట్టించి హిందూ, ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ప్రజలు ఇలాంటి ప్రయత్నాలను గమనించాలని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను తెలుసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాగెల్లి నరసయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు దాకూర్ తిరుపతి, ఉపాధ్యక్షుడు సుంచుల నారాయణ, నాయకులు నాగుల నరసగౌడ్, చింతకుంట శంకర్, మొహమ్మద్ రియాసత్, బోసు భూమన్న తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక పార్కు భూ సేకరణపై అపోహలు వద్దు

**ఈడీ అటాచ్ చేసిన భూమి ల్లో 47.22 ఎకరాలే సేకరణకు ప్రతిపాదన**

**వాస్తవాలను పరిశీలించ కుండా ప్రచురించిన కథనం సత్యదూరం**

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెం బర్ 10, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా భోరజ్ మండలంలోని రాంపూర్ (టీ), గిమ్మ (బీ), గూడ, హ త్తిఘాట్ గ్రామాల్లో పారిశ్రా మిక పార్కు ఏర్పాటుకు చే పడుతున్న భూసేకరణకు సంబంధించి సెప్టెంబర్ 9న ఒక దినపత్రికలో (ప్రజాజ్యోతి కాదు) ప్రచురితమైన క థనం అవాస్తవ మని, జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. నాలుగు గ్రామాల్లో పారిశ్రామిక పార్కు ఏర్పాటుకుమొత్తం 2,062.01 ఎకరాల భూమిని సేకరించేందుకు ప్రతి పాదనలు ఉన్నాయని తెలిపారు. ఎం/ఎస్ జి.ఎస్. బయోటెక్ సంస్థకు చెందిన కొ న్ని భూములను రుణ బకా యిల నేపథ్యంలో ఎన్ ఫో ర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అటాచ్ చేసిందన్నారు. అయితే, ఈడీ అటాచ్ చేసిన 500 ఎకరాలకు పైగా భూ మిని సేకరిస్తున్నట్లు కథనం లో పేర్కొనడం వాస్తవం కా దని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్‌సీఎల్‌టీ లిక్విడేటర్ అం దించిన జాబితా ప్రకారం, ఈడీ అటాచ్ చేసిన భూము ల్లో కేవలం 47.22 ఎకరాలు మాత్రమే ప్రస్తుత భూ సేకర ణ ప్రతిపాదనల్లో ఉన్నాయ ని తెలిపారు.

**గ్రామాల వారీగా భూముల వివరాలు**

గూడ: 259.23 ఎకరాలు సేకరణకు ప్రతిపాదించగా, ఇందులో ఈడీ అటాచ్ చేసి న భూమి 37.23 ఎకరాలు.

రాంపూర్ (టీ): 333.38 ఎ కరాలు సేకరణకు ప్రతి పా దించగా, ఇందులో ఈడీ అ టాచ్ చేసిన భూమి 9.39 ఎ కరాలు.గిమ్మ (బీ): 274.09 ఎకరాలు సేకరణకు ప్రతిపా దించగా, ఇందులో ఈడీ అ టాచ్ చేసిన భూమి లేదు.

హత్తిఘాట్: 1,149.11 ఎక రాలు సేకరణకు ప్రతిపాదించగా, ఇందులో ఈడీ అటాచ్ చేసిన భూమి లేదు. మొత్తంగా 2,062. 01 ఎకరాల భూమి సేకరణకు ప్రతిపా దించగా, అందులో ఈడీ అటాచ్ చేసిన భూమి 47. 22 ఎకరాలు మాత్రమేనని, భూములను సేకరిస్తున్నా రంటూ కథనంలో పేర్కొన్న అంశాలు అవాస్తవమని ఆయన స్పష్టం చేశారు. వాస్త వాలను పూర్తిగా పరిశీలించకుండా ఇలాంటి కథనాలు ప్రచురించడం వల్ల భూయ జమానులు, ప్రజల్లో అనవ సరమైన అపోహలు, ఆందో ళనలు ఏర్పడే అవకాశం ఉందన్నారు. భూసేకరణ ప్రక్రియ చట్ట నిబంధనలకు అనుగుణంగా, పూర్తి పార దర్శకతతో కొనసాగు తుందని కలెక్టర్ తెలిపారు. భూ మికి సంబంధించి ఏదైనా టై టిల్ వివాదం ఉన్నట్లయితే చట్టం--2013, తెలంగాణ సవరణ చట్టం-- 2016 నిబంధనల ప్రకారం తగిన పరిహారం చెల్లించే లా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. భూసేకరణకు సం బంధించిన వాస్త వాలను ప్రజలు గమనిం చాలని, అసత్య ప్రచా రాలను నమ్మి ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ సూచించారు.

# ఆదిలాబాద్ జిల్లాకు యూనివర్సిటీ, జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేయాలి

**కుప్టీ ప్రాజెక్ట్ నిర్మాణానికి వెంటనే చర్యలు తీసుకోవాలి**

**ఆదిలాబాద్ డిసిసి అధ్యక్షు డు డా. నరేష్ జాదవ్**



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 10,(ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లాకు యూ నివర్సిటీ, జేఎన్టీయూ ఇంజ నీరింగ్ కళాశాల మంజూరు చేయాలని, కుప్టీ ప్రాజెక్ట్ ని ర్మాణానికి చర్యలు తీసుకో వాలని ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అ ధ్యక్షుడు నరేష్ జాదవ్ విజ్ఞ ప్తి చేశారు.తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ప్రాంగణంలో ము ఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి ఆదిలా బాద్ జిల్లా అభివృద్ధికి సం బంధించిన పలు కీలక అం శాలపై వినతిపత్రం సమ ర్పించారు.ముఖ్యంగా ఆది లాబాద్ జిల్లాకు ప్రత్యేక యూనివర్సిటీ ఏర్పాటు చేయడంతో పాటు జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశా లను మంజూరు చేయాలని, అదేవిధంగా జిల్లాకు అత్యంత కీలకమైన కుప్టీ ప్రాజెక్టని ర్మాణాన్ని వెంటనే చేపట్టాలని ముఖ్యమంత్రిని కోరారు.ఈ సందర్భంగా డా. నరేష్ జాదవ్ మాట్లాడుతూ ఆది లాబాద్ జిల్లా ప్రజల చిరకాల ఆకాంక్షలైన యూనివర్సి టీ, ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు, కుప్టీ ప్రాజెక్ట్ నిర్మా ణం కోసం జిల్లా కాంగ్రెస్ పా ర్టీ నిరంతరం కృషి చేస్తోంద న్నారు. ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి ఇంద్రవెల్లి సహా వివి ధ సందర్భాల్లో ఇచ్చిన హా మీలను గుర్తు చేస్తూ, వాటిని అమలు చేయాలని కోరి నట్లు తెలిపారు.అదేవిధంగా ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా ఈ అంశాలపై ముఖ్యమంత్రికి ప్రత్యేకంగా లేఖ రాసిన విషయాన్ని డా. నరేష్ జాదవ్ తెలిపారు. ఇటీవల ఆదిలాబాద్ జిల్లాలో జ రిగిన పొలిటికల్ అఫైర్స్ కమిటీ (పిఏసి) సమావేశంలో యూనివర్సిటీ, జేఎన్టీ యూ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు, కుప్టీ ప్రాజెక్ట్ నిర్మా ణానికి సంబంధించి జిల్లా తరఫున చేసిన తీర్మానాన్ని కూడా ముఖ్యమంత్రికి సమ ర్పించిన వినతి పత్రానికి జతచేసినట్లు తెలిపారు.ఈ అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి, ఇచ్చిన మాటకు కట్టుబడి యూనివర్సిటీ, ఇంజ నీరింగ్ కళాశాల ఏ ర్పాటుతో పాటు కుప్టీ ప్రాజె క్ట్ నిర్మాణానికి అవసరమైన చర్యలు త్వరగా తీసుకుం టామని హామీ ఇచ్చారని డా. నరేష్ జాదవ్ తెలిపారు.ఆదిలాబాద్ జిల్లా ప్రజ ల చిరకాల ఆకాంక్షలను నెర వేర్చేందుకు సానుకూలంగా స్పందించి న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, అలాగే జిల్లా అభివృద్ధి కోసం ప్రత్యేకంగా లేఖ రాసిన ఇన్చార్జ్ మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారా వుకి యావత్ ఆదిలాబాద్ జిల్లా ప్రజల తరఫు న, జిల్లా కాంగ్రెస్ పార్టీ తరఫున, జిల్లా పిఏసి సభ్యుల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని డా. నరేష్ జాదవ్ పేర్కొన్నారు.

# దళితులను అవమానించిన వారిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి

## దురహంకార బిఆర్ఎస్ చర్యలను తప్పు పట్టిన దళితులు

## ఖానాపూర్‌లో దళిత కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో




**ఖానాపూర్ సెప్టెంబర్ 10( ప్రజా జ్యోతి )**దళితులపై వివక్షను నిరసిస్తూ దళిత కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఖానాపూర్‌లో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. అనంతరం దళితులను అవమానించేలా వ్యవహరించిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేయాలని కోరుతూ ఖానాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అసభ్య పదజాలంతో వ్యాఖ్యలు చేసి అవమానించారని ఆరోపించారు. దీనికి నిరసనగా ఎర్రవెల్లి ఫామ్‌హౌస్ వద్ద దళితులు వెయ్యి డప్పులతో నిరసన తెలిపేందుకు వెళ్లారని పేర్కొన్నారు. అయితే దళితులు నడిచిన ప్రాంతం మైలపడిందంటూ పసుపు నీళ్లతో శుభ్రం చేశారని త్వరలో మారుతున్న ఇంకా అంటరాని తరాన్ని కంప్యూటర్ యుగంలో టిఆర్ఎస్ నాయకులు తిరిగి ఆసంస్కృతికి తెరలేపడం దురదృష్టకరమని దళిత సంఘాలు ఆరోపించారు. ఈ ఘటనకు బాధ్యులైన పావని గౌడ్, సంధ్యారావులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని పోలీసులను కోరారు.బీఆర్ఎస్ దళిత వ్యతిరేక పార్టీ అని నాయకులు విమర్శించారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని, దళిత కుటుంబాలకు మూడెకరాల భూమి ఇస్తామని, దళితబంధు పథకాన్ని అందరికీ అమలు చేస్తామని హామీలు ఇచ్చి మోసం చేశారని ఆరోపించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై వ్యాఖ్యలు చేసిన తాతా మధును పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. దళితులపై వివక్ష కొనసాగిస్తే రాబోయే ఎన్నికల్లో వారి ఓట్లు అడగవద్దని అన్నారు. పోలీసులు ప్రజలకు భద్రత కల్పించేందుకు విధులు నిర్వహిస్తుంటే వారిని బెదిరించడం, దూషించడం, తోసివేయడం సరికాదన్నారు. మహిళా పోలీసుల సమక్షంలో చొక్కాలు విప్పడం కూడా సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు. దళితులను అవమానించినందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్రె గంగాధర్, సంగర్తి రాజన్న, రసమల అశోక్, ద్యావతి రాజేశ్వర్, జన్నారపు శంకర్, కావలి సంతోష్, దాసరి రాజన్న, మామడ శ్రీనివాస్, బిక్కి రాజన్న, కడమంచి లక్ష్మణ్, మాదరి రాజేశ్వర్, గుడిమందుల శ్రీహరి, మగ్గిడి సురేష్, ములుగురి శ్రీహరి, మద్దెల రామకృష్ణ, దేవల్ల రాజేశ్వర్, మైస రాజశేఖర్, కొమిరి వామన్, గుడిమల్ల లింగేశ్వర్, దాసరి రమేష్, ఎడ్ల గంగాధర్, కడమంచి భాస్కర్, నల్ల రవీందర్, గడుగు నరసయ్య, పందుగ పెద్దులు, బొమ్మెన నరేష్, మైస శ్రీనివాస్, గడువు లక్ష్మీనరసయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి నాయకుల అర్ధరాత్రి అరెస్టులు దారుణం



**ఖానాపూర్ సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి )** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలో ఎలాంటి ఆందోళనకు పిలుపునివ్వకపోయినా విద్యార్థి నాయకులను పోలీసులు అర్ధరాత్రి నుంచి ముందస్తుగా అరెస్టు చేయడాన్ని బీఆర్ఎస్వీ నాయకులు సుద్దాల మహిపాల్, మునుగురి ప్రణీత్ తీవ్రంగా ఖండించారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై ప్రశ్నించే గొంతులను అణచివేయడమే ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోందని ఆరోపించారు. అసెంబ్లీలో జరిగిన పరిణామాల నేపథ్యంలో ప్రభుత్వం భయపడుతోందని, అందుకే విద్యార్థి నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి నిర్బంధిస్తోందని విమర్శించారు. ఎలాంటి ఆందోళనకు పిలుపునివ్వకుండానే అరెస్టులు చేయడం పోలీస్ ఇంటెలిజెన్స్ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ప్రజాస్వామ్యం లో ప్రశ్నించే హక్కును ప్రభుత్వం గౌరవించాలని, అరెస్టులతో విద్యార్థుల గొంతులను అణచివేయలేరని పేర్కొన్నారు. అరెస్టు చేసిన విద్యార్థి నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాం డ్ చేశారు. అరెస్టయిన వారిలో ఆడెపు రవి, చుక్కల నరేష్, పూ సల మనోజ్, కరిపే సాయిరాజ్ తదితరులు ఉన్నారని తెలిపారు.

# ఉద్యోగుల పెన్షన్ భద్రతకు ఓపీఎస్ ఒక్కటే మార్గం

**జిల్లా కన్వీనర్ పసుల శివకుమార్**



**ఖానాపూర్ సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి )** సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఉద్యోగ సంఘం నిర్మల్ జిల్లా కన్వీనర్ పసుల శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఖానాపూర్‌లో విలేకరులతో మాట్లాడుతూ ఉద్యోగ జేఏసీ ఆందోళనలకు స్పందించి పెండింగ్ పీఆర్సీ, డీఏలపై చర్చలు జరిపి పరిష్కార చర్యలు చేపట్టడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు.అయితే పెన్షన్ విధానంపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. పీఆర్సీ, డీఏలను సకాలంలో చెల్లించడం ప్రభుత్వ బాధ్యతలో భాగమేనన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ఉద్యోగులు ప్రభుత్వానికి సహకరిస్తున్న విషయాన్ని గుర్తించాలని కోరారు.సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరిస్తే 2039 వరకు ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం పడదని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని శాఖల్లో అధిక సంఖ్యలో సీపీఎస్ ఉద్యోగులు ఉన్నందున తక్షణమే ఓపీఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల పెన్షన్ భద్రతకు ఓపీఎస్ ఒక్కటే పరిష్కారమని అన్నారు.ఓపీఎస్ సాధనకు అన్ని ఉద్యోగ, పెన్షనర్ సంఘాలు, రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోకపోతే భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని శివకుమార్ హెచ్చరించారు.

# సిర్సన్నలో వైభవంగా పొలాల అమావాస్య వేడుకలు

**రైతన్నల సంబరం! కాడెద్దులకు పూజలు..**

**పాడిపంటలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలి: సర్పంచ్ క్యాతం సురేష్ రెడ్డి..**



**ఆదిలాబాద్ టౌన్ , సెప్టెంబర్ 10 ( ప్రజా జ్యోతి )** ఆదిలాబాద్ జిల్లా బేల మండలం సిర్సన్న గ్రామం లో పొలాల అమావాస్య పండుగను గురువారం రైతులు, గ్రామస్తులు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. శ్రావణ మాస ముగింపును సూచించే ఈ పండుగ, తమకు ఏడాది పొడవునా వ్యవసాయ పనుల్లో తోడుగా నిలిచే కాడెద్దుల పట్ల కృతజ్ఞతను చాటుకునే అద్భుతమైన సంప్రదాయం.?పండుగ రోజున, రైతన్నలు ఉదయాన్నే ఎడ్లను వాగులు, చెరువుల వద్దకు తోసుకెళ్లి శుభ్రంగా స్నానం చేయించారు. అనంతరం, వాటికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కొమ్ములకు రంగులు వేసి, పూలమాలలు, జూళ్లు, రంగుల ముక్కుతాళ్లతో అందంగా ముస్తాబు చేశారు. అలంకరించిన ఎడ్లను డప్పు చప్పుళ్లు, మంగళవాయిద్యాలతో గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయానికి ఊరేగింపుగా తీసుకెళ్లి, ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేయించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, బసవన్నలకు నైవేద్యంగా పూర్ణం బూరెలను సమర్పించి, కుటుంబ సభ్యులతో కలిసి పండుగ భోజనాలను ఆస్వాదించారు. ఈ వేడుకలతో సిర్సన్న గ్రామం పండుగ వాతావరణంతో కన్నులపండువగా మారింది. భగవంతుని ఆశీర్వాదంతో గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలు, పాడిపంటలతో చల్లగా ఉండాలని సర్పంచ్ క్యాతం సురేష్ రెడ్డి వేడుకున్నారు.

# మహాత్మా జ్యోతిబాపూలే ఓవర్సీస్ విద్యానిధికి దరఖాస్తుల ఆహ్వానం

**విదేశీ విద్యకు బాటలు**

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 10,(ప్రజా జ్యోతి)** విదేశాల్లో ఉన్నత విద్య (మాస్టర్స్/డాక్టరేట్) అభ్య సించాలనుకునే బీసీ, ఈ బీ సీ విద్యార్థుల కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "మహాత్మా జ్యోతిబాపూలే బీసీ ఓవర్సీస్ విద్యానిధి" పథకానికి సంబంధించిన దరఖా స్తుల ప్రక్రియ ప్రారంభమైనట్లు జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఒక ప్రకటనలో తెలిపారు. 2026 ఆగస్టు/ సెప్టెంబర్ (ఫాల్ సెషన్)కు సంబంధించి ఈ ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, అర్హులైన విద్యార్థులు సెప్టెంబర్ 30, 2026 లోపు దరఖాస్తు చే సుకోవాలని ఆయన సూచించారు.ఈ పథకం కింద మొత్తం 350 మంది విద్యార్థులను ఎంపిక చేయడం జరుగుతుందని ఇందులో 250 మంది బీసీ విద్యార్థులు, 100 మంది ఈబీసీ విద్యార్థులకు అవకాశం లభిస్తుందని వెల్లడించారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం రూ. 5 లక్షలలోపు ఉండాలని, దరఖాస్తు చేసే సమయానికి వయస్సు 35 సంవత్సరాలు దాటకూడదని పేర్కొ న్నారు. డిగ్రీలో కనీసం 60 శాతం మార్కులతో పాటు, జీఆర్ఇ (260 మార్కులు) లేదా జీ-మ్యాట్ (500 మార్కులు), టోఫెల్ (60 మార్కులు) లేదా ఐఇఎల్‌టిఎస్ (6.0) లేదా పిటిఇ (50 మార్కులు) పరీక్షల్లో ఏదో ఒక దానిలో అర్హత సాధించి ఉండాలని అర్హతలను వివరించారు.ఆసక్తి, అర్హత కలిగిన విద్యార్థులు వెబ్‌సైట్ ద్వారా సద్వి నియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొ న్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ త్యాగాలు అమరమైనవి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ లో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి**



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 10,( ప్రజా జ్యోతి)** వీరనారి చాకలి ఐలమ్మ సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా గురువారం రిమ్స్ ముందు నిర్వ హించిన వర్ధంతి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా హాజరై మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూషా, ప్రజా ప్రతిని ధులు, అధికారులతో కలిసి ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా ని వాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాడు భూస్వామ్య వ్యవస్థకు, దొరల అరాచకాలకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటం చేసిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. తన హక్కుల కోసం, ఆత్మ గౌరవం కోసం ఆమె సాగించిన పోరాటం తరతరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొ న్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో మహిళల పాత్రను ప్రపంచానికి చాటి చెప్పిన ఐలమ్మ ధైర్యసాహ సాలు చిరస్మర ణీయమని అన్నారు. అణచి వేతపై తిరగబడిన ఐలమ్మ అడుగు జాడల్లో నడుస్తూ, సామాజి క సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పి లుపునిచ్చారు. ప్రభుత్వం వీరనారి చాకలి ఐలమ్మ త్యాగాలను గుర్తించి, ఆమెస్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించేలా అనేక కార్యక్రమాలను చేపడుతోందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఆమె వర్ధంతి వేడుకలను అధికారికంగా, అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నా మని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, అదనపు కలెక్టర్ ఆర్ఎస్ చిత్ర, మున్సిపల్ చైర్మన్ బండారి అనూష, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్, ఇత ర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్ల అందజేత



**ఖానాపూర్ సెప్టెంబర్ 10( ప్రజా జ్యోతి )**ఖానాపూర్ పట్టణంలోని గ్లోబల్ సొల్యూషన్స్ 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిరుపేద కుటుంబాలకు చెందిన మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గత నెల ప్రారంభమైన శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన మహిళలకు గురువారం నిర్వాహకులు ముసవీర్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ అంకం మౌనిక, వైస్ చైర్మన్ షోయబ్ హాజరయ్యారు. కౌన్సిలర్లు గుముల అశోక్, నిమ్మల రమేష్, బొప్పరపు సత్యవతి, ఎండీసీ అధ్యక్షుడు ఇర్ఫాన్, శిక్షకురాలు తస్లీమ్ బేగం, న్యాయ సలహాదారు షేక్ ఖదీర్, సహాయకులు షర్జిల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపంపిణీలో పారదర్శకత ముఖ్యం

**నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు**

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**





**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 10, (ప్రజా జ్యోతి)** జిల్లాలో ప్రజా పంపిణీ వ్యవ స్థను మరింత పారదర్శకంగా నిర్వహించి, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా అందరూ బాధ్యతా యుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా స్పష్టం చేశారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రేషన్ షాప్ డీలర్లు, రైస్ మిల్లర్లతో వేర్వేరుగా నిర్వహించిన సమీక్షా సమావేశాలలో ఆయన పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పేద ప్రజలకు రేషన్ బియ్యాన్ని ఎలాంటి అక్రమాలకు తావులేకుం డా పారదర్శకంగా పంపిణీ చేయాలని, రేషన్ షాపుల ను నిర్దేశిత వేళల్లో తెరిచి ఉంచి లబ్ధిదారులకు సరుకులను అందించాలని డీల ర్లను ఆదేశించారు. నిబంధ నలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని హె చ్చరించిన ఆయన, డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ మా ర్గదర్శకాలకు అనుగుణంగా కృషి చేస్తామని భరోసా ని చ్చారు. అలాగే ధాన్యం సేక రణతో పాటు కస్టమ్ మిల్లిం గ్ రైస్ (సీఎంఆర్) ప్రక్రియ ను నిర్దేశిత గడువు లోగా పూర్తి చేయాలని రైస్ మిల్ల ర్లను ఆదేశించారు. మిల్లు లకు చేరే ధాన్యం నాణ్యత ను పరిశీలించడంతో పాటు, సీఎంఆర్ బియ్యాన్ని ఎఫ్ సీ ఐ గోదాములకు ఎలాంటి జాప్యం లేకుండా అప్పగించడంలో నిబంధనలు కచ్చితంగా పాటించాలని తేల్చి చెప్పారు.ఈ సమావేశాలలో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రా, సబ్ కలెక్టర్ కే.ప్రణయ్ కుమార్, ఆర్డీఓ జగదీ శ్వర్, డిసిఎస్ఓ నందిని, డి ఎం సుధారాణి, రేషన్ షాప్ డీలర్ల యూనియన్ ప్రతిని ధులు, రైస్ మిల్లర్లు, ఇతర అధికారులు, సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

# పోషకాహార లోప నిర్మూలనే లక్ష్యం





జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 10,(ప్రజా జ్యోతి)**తల్లి, పిల్లల ఆరోగ్య రక్షణతో పాటు జిల్లాలో పోషకా హారలోపాన్ని సంపూర్ణంగా నిర్మూలించడమే ధ్యేయంగా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షాపిలుపు నిచ్చారు. మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మంది రంలో గురువారం 9వ 'పో షణ మాసం' (పోషన్ అభి యాన్) ప్రత్యేక కార్యక్రమా నికి ఆయన ముఖ్య అతిథి గా హాజరయ్యారు. ఈ సం దర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సెప్టెంబరు 9 నుంచి అక్టోబరు 8 వరకు నెల రోజుల పాటు 'మన అంగన్ వాడీ మన బాధ్యత' నినా దంతో జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. గర్భిణులు బాలింతలు, చిన్నారులకు క్రమంతప్పకుండా పౌష్టికాహారం అందిస్తేనే ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ము ఖ్యంగా రక్తహీనత (అనీమి యా) నివారణకు ఆహారంలో వైవిధ్యం పాటించాలని,అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రతీరోజూ శుభ్రమైన వాతావరణంలో తాజా వేడి వంటకాలు అందేలా అధికారులు ప ర్యవేక్షించాలని ఆదేశించారు. చిన్నారుల సమగ్ర మా నసిక, శారీరక వికాసానికి తొలి నాళ్ల పోషణ, బాల్య విద్య ఎంతో కీలకమని తె లిపారు. 'ప్రధానమంత్రి మా తృ వందన యోజన' వంటి సంక్షేమ పథకాల ప్రయోజనాలను అర్హులైన లబ్ధిదారులందరికీ చేరవేయాలని సూచించారు. పిల్లల పెంపకంలో అధికారుల బాధ్యతతో పాటు తల్లిదండ్రుల పాత్ర, సమాజ భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని పేర్కొ న్నారు. ఆరోగ్యవంతమైన తెలంగాణ స్వప్నాన్ని సాకారం చేసేందుకు ప్రజా ప్రతి ని ధులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. జిల్లాలోని ప్రతి గ్రామంలోని అంగన్ వాడీ కేంద్రాల ద్వారా నిర్వహిస్తున్న ఆరోగ్య తనిఖీలు, అవగాహన సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు.అనంతరం 9వ రాష్ట్రీయ పోషణమహా కార్యక్రమా నికి సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, జడ్పీ సీఈవో రవి, డిపిఓ రమేష్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, మెప్మా పిడి రాజు, సిడిపిఓలు, అంగన్‌వాడీ సూపర్ వైజర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 16న చలో ఆదివాసీ గిరిజనుల చలో ఉట్నూర్

ఐటీడీఏ ఆదివాసీ మార్చ్‌ను విజయవంతం చేయాలి

**ఉట్నూర్, సెప్టెంబర్ 10, (ప్రజా జ్యోతి )** సెప్టెంబర్ 16న ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయం ముం దు నిర్వహించనున్న ఆదివా సీ మార్చ్--ముట్టడి కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని తుడుం దెబ్బ మం డల కమిటీ ఆధ్వర్యంలో వి స్తృత ప్రచారం నిర్వహించా రు.తుడుం దెబ్బ ఉట్నూర్ మండల అధ్యక్షులుసోయం శంకర్, ఉపాధ్యక్షులు మెస్రం ధన్‌రాజ్, చహకటి బాపురా వ్, ఆరె మనోజ్, డివిజన్ కా ర్యనిర్వాహక అధ్యక్షులు నందు చాందేకర్ ఆధ్వర్యంలో ఉట్నూర్ మండలంలోని రాజన్నగూడ, ధర్మగూడ, మోతిరాంళ గూడ, హోల్వాడి గ్రామాల్లో గ్రామ పటేళ్లతో కలిసి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఆదివాసుల హక్కులు, అస్తి త్వం, భవిష్యత్తు కోసం నిర్వహిస్తున్న



సెప్టెంబర్ 16 ఉ ట్నూర్ ఐటీడీఏ ఆదివాసీ మార్చ్--ముట్టడి కార్యక్రమా నికి ప్రతి గ్రామం నుంచి ఆది వాసులు పెద్ద సంఖ్యలో తర లివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గూడెం గూడెం నుంచి ఉట్నూర్‌కు తరలివచ్చి ఆదివాసీ మార్చ్‌ను విజయవంతం చేయాలని గ్రామ పటేళ్లు, యువతీ యువకులు, ప్రజలను కోరారు.




## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘణంగా వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 10,( ప్రజా జ్యోతి)** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వే డుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల లు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల హక్కుల కోసంధైర్యంగా పోరాడిన చాకలిఐలమ్మ జీ వితం నేటి తరానికి స్ఫూర్తి దాయకమని అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం, చూపిన ధైర్యసాహ సాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, స మానత్వం కోసం ఆమె చేసి న కృషిని ప్రతి ఒక్కరూ స్మ రించుకోవా లని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బో రంచు శ్రీకాంత్ రెడ్డి, టి పిసి సి మాజీ జనరల్ సెక్రెటరీ గంద్రత్ సుజాత, మాజీ డి సిసి అధ్యక్షుడు సాజిద్ ఖాన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చరణ్ గౌడ్, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామరూపేష్ రెడ్డి, టౌన్ ప్రెసి డెంట్ కిజార్ పాషా, జిల్లా మీడియా కోఆర్డినేటర్ మేకల జితేందర్, జనరల్ సెక్రె టరీ చంద్రశేఖర్, డీసీసీ కార్యదర్శి హిమ అభి షేక్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీకర్ గౌడ్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాడ్ బండ్ వీరాంజనేయ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**నేరడిగొండ సెప్టెంబర్ 10( ప్రజాజ్యోతి):** హైదరాబాద్ తాడ్ బండ్‌లోని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో పొలాల అమా వాస్య సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు.అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. పొలాల అమావాస్య సందర్భంగా బోథ్ నియోజక వర్గ ప్రజలందరూ ఎద్దుల పండుగను సంప్రదాయబద్ధంగా, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ప్రజ లంతా పండుగను ఆనందోత్సాహాలతో నిర్వహించడంతో పాటు పరస్పర సోదరభావాన్ని చాటాలని ఆకాంక్షించారు.ఎమ్మెల్యే వెంట నాయకులు శ్రీరామ్ నాయక్, పెంచల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఉత్సాహంగా 62వ వార్షిక క్రీడా పోటీలు ప్రారంభం.



**మందమర్రి, సెప్టెంబర్ 10(ప్రజాజ్యోతి ):** సింగరేణి మందమర్రి ఏరియా అంతర్ విభాగీయ 62వ వార్షిక క్రీడా పోటీలు గురువా రం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. స్థానిక సింగరేణి హైస్కూ ల్ మైదానంలో నిర్వహించిన ప్రారంభ కార్యక్రమానికి ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారం భించారు.తొలిరోజు ఫుట్‌బాల్ పోటీలు నిర్వహించారు. కాసిపేట-2, కేకే-5 జట్ల మధ్య జరిగిన తొలి మ్యాచ్‌ను టాస్ అనంతరం ప్రారంభించారు. అనంతరం జీఎం క్రీడాకారులను పరిచయం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన క్రీడలు ఉద్యోగుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తా యన్నారు. పని ఒత్తిడికి క్రీడలు మంచి ఉపశమనాన్ని అందిస్తా యని పేర్కొ న్నారు. ఆరోగ్యకరమైన, దృఢమైన ఉద్యోగులతో సంస్థ మరింత మెరుగైన ఉత్పత్తి సాధించి అభివృద్ధి చెందుతుందని తెలిపారు. క్రీడలకు సింగరేణి యాజమాన్యం ప్రాధాన్యం ఇస్తోందని, ప్రతి ఏరియాకు క్రీడా సామగ్రి కొనుగోలుకు రూ.4.50 లక్షలు కేటా యించిందని చెప్పారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ఏరియా స్థాయితో పాటు కంపెనీ, కోల్ ఇండియా స్థాయి పోటీల్లో సింగరే ణి క్రీడాకారులు ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు. తొలిరోజు ఫుట్‌బాల్ పోటీల్లో కేకే-5 జట్టు విజేతగా, కాసిపేట-2 జట్టు రన్నరప్‌గా నిలిచింది. కార్యక్రమంలో ఏరియా ఎస్‌వోటుజీఎం జి.ఎల్. ప్రసాద్, డీజీఎం (పర్సనల్) సి.హెచ్. అశోక్, ఏఐటీయూ సీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, క్రీడల కార్యదర్శి ఎం. కార్తీక్, సమన్వయకర్త ఎస్. శివకృష్ణ, జనరల్ కెప్టెన్ సాక శ్రీనివాస్, క్రీడల కెప్టెన్లు, గుర్తింపు పొందిన కార్మిక సంఘాల నా యకులు, క్రీడాకారులు, ఉద్యోగులు, అభిమానులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలి

మాజీ మంత్రి జోగు రామన్న




**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 10,(ప్రజా జ్యోతి)** బిఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘణంగా చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి వేడుకలు జరుపు కున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగు రామన్న ఆదిలాబాద్ పట్ట ణంలోని రిమ్స్ ఎదుట ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ తెలంగాణ సాయుధ పోరాటం లో చాకలి ఐలమ్మ పోషించిన పాత్ర చరిత్రలో చిరస్మరణీయమని అన్నారు. పేదలు, బడుగు బల హీన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. భూమి, భుక్తి, విముక్తి కోసం ధైర్యంగా పో రాడిన వీరనారి చాకలి ఐల మ్మ ఆశయాలను ప్రతి ఒ క్కరూ ఆదర్శంగా తీసుకోవా లని సూచించారు. సామా జిక న్యాయం, సమానత్వం కోసం ఐలమ్మ చేసిన పోరాట స్ఫూర్తితో బడుగు బల హీనవర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ సేవలను, పోరాట చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియ జేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నా రు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ సారథ్యంలో చాకలి ఐలమ్మ వంటి వీర నారుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించడం జరిగిందని, జోగు రామన్న తె లిపారు. అయితే ప్రస్తుతం ఇస్త్రీ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న రజక సోదరుల సమస్యలపై కాంగ్రెస్ ప్రభు త్వం చిన్నచూపు చూస్తోం దని విమర్శించారు. రజకు లకు సంబంధించినవిద్యుత్ బిల్లుల సమస్యపై ప్రభుత్వం ఇప్పటివరకు సరైన రీతిలో స్పందించకపోవడం అమానుషమన్నారు. వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. త్వరలోనే రజక సంఘాల ప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి దృష్టికి సమస్య లను తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తా మని జోగు రామన్న స్పష్టం చేశారు. సంఘ సభ్యులు చిక్కాల దత్తు , కార్తీక్, దివిటి రాజు, మైలారం శ్యామ్, స్వామి, అలాల్ అజయ్, నారాయణ, సాజి తుద్దీన్, మెట్టు ప్రహ్లాద్, చందాల రాజన్న, అశోక్ స్వామి, ధమ్మా పాల్, అసిఫ్, అనిల్. తదితరులు పాల్గొన్నారు.

## చింతల్ బోరిలో ఘనంగా గ్రామసభ



**సోనాల, సెప్టెంబర్ 10 ( ప్రజాజ్యోతి ):** సోనాల మండల పరిధిలోని చింతల్ బోరి గ్రామంలో సర్పంచ్ గైక్వాడ్ శ్రీరామ్ అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో రత్నాకర్ రావు హాజరయ్యారు. గ్రామంలో నెలకొన్న తాగునీరు, డ్రైనేజీ, వీధి దీపాలు, సీసీ రోడ్ల నిర్మాణం వంటి ప్రాథమిక సమస్యలపై గ్రామస్థులు సభ దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వ పథకాల అమలు, అర్హులైన లబ్ధిదారుల ఎంపిక, గ్రామ అభివృద్ధి ప్రణాళికల గురించి సుదీర్ఘంగా చర్చించారు.

## అడేగామా (కె) గ్రామంలో ఘనంగా బసవన్న వేడుకలు

భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు



**ఇచ్చోడ: సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి )**ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని అడేగామా (కె) గ్రామంలో పొలాల అమావాస్య సందర్భంగా బసవన్న వేడుకలను గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బసవన్నలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామస్తులు అంత భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు.గ్రామంలో సుఖశాంతులు నెలకొని, పంటలు సమృద్ధిగా పండి రైతులు ఆనందంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సంప్రదాయబద్ధంగా నిర్వహించిన బసవన్నలకు నైవేద్యం సమర్పించి ఆశీర్వాదాలు తీసుకున్నారు ఈ వేడుకల్లో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బసవన్నలకు ప్రత్యేక పూజలు చేసి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో పెద్దకాపు వెంకటరమణ రెడ్డి, సర్పంచ్ అనసూయ పోతరెడ్డి.ఉప సర్పంచ్. బద్దం.రామచంద్రారెడ్డి, శ్రీనివాస్ పంతులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వి బీ జీ రాంజీ జాతీయ పథకాన్ని సద్వినియోగ పరచుకోవాలి.

-సర్పంచ్ సంఘం సోనాల మండల అధ్యక్షుడు వినోద్ సింగ్ చౌహాన్



**సోనాల, సెప్టెంబర్ 10( ప్రజాజ్యోతి ):** సోనాల మండలంలోని పార్డి ( కె ) గ్రామపంచాయతీలో విబీజి రాంజీ వికాసిత్ భారత్ జాతీయ పథకంలో భాగంగా ఈరోజు గ్రామసభ నిర్వహించి ప్రణాళికను రూపొందించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చౌహాన్ వినోద్ సింగ్ మాట్లాడుతూ 26-2027 సంవత్సరంలో భాగంగా 318 పనులను గుర్తించమన్నారు. తమకు కావాల్సిన మౌలిక వసతులను గుర్తించి, వాటి పురోగతి కోసం గ్రామ సభలో చర్చించడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ ఉప సర్పంచ్ అశోక్ , కార్యదర్శి అమనిక టెక్నికల్ అసిస్టెంట్ శంకర్, ఎస్ ఏ సుధాల్ సింగ్, గ్రామ సమైక్య అధ్యక్షురాలు సుజాత, గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

# ఆదివాసీ సంస్కృతి ఎంతో గొప్పది, ప్రత్యేకమైనది

## మరగొళ్ల పోటీలను ప్రారం భించిన ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో రాజేశ్వర్‌రావు





**ఉట్నూర్, సెప్టెంబర్ 10, (ప్రజా జ్యోతి )**ఆదివాసీ సంస్కృతి ఎంతో గొప్పదని, ప్రత్యేకమైనదని ఐటీడీఏ ఇన్‌చార్జి ప్రాజెక్టు అధికారి రాజేశ్వర్‌రావు అన్నారు. గురువారం పొలాల అమావాస్య పండుగను పు రస్కరించుకుని ఉట్నూర్‌లోని ఐటీడీఏ ప్రాంగణంలో సాంస్కృతిక గిరి ఆధ్వర్యంలో నిర్వహించిన మరగొళ్ల పోటీలను ఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా పీవో రాజేశ్వర్‌రావు మా ట్లాడుతూ ఆదివాసీ సమాజం తరతరాలుగా పాటిస్తూ వస్తున్న ఆచారాలు, సంప్రదాయాలు, పండుగలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో విశిష్టమైనవని తెలిపారు. పొలాల అమావాస్య పండు గకు నెల రోజుల ముందుగానే ఆదివాసీ గ్రామాల్లో మరగొళ్లతో సరదాగా ఆటలు ఆడుతూ, పాటలు పాడుతూ సందడి చేసే సంప్రదాయం కొనసాగుతుం దని చెప్పారు. పొలాల అమావాస్య మరుసటి రోజు గ్రామ పొలిమేరల్లో ప్రత్యేకంగా పూజలు నిర్వహించడం ఆదివాసీ సమాజంలో అనా దిగా వస్తున్న ఆచారమని పే ర్కొన్నారు. ప్రకృతితో మమే కమై, తమ జీవన విధానంలో భాగంగా కొనసాగిస్తున్న ఇలాంటి సంప్రదాయాలు ఆదివాసీ సంస్కృతికి ప్రత్యేక గుర్తింపును తీసుకు వస్తు న్నాయని అన్నారు. ఆది వాసీ సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, భాషలను పరిరక్షించి భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై



ఉందని పీవో తెలిపారు. ఈ దిశగా ఐటీడీ ఏ ఆధ్వర్యంలో ఆదివాసీ భాష, సంస్కృతి పరిరక్షణకు చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. యువత, విద్యార్థులు తమ సాంప్రదా యాలు, సంస్కృతిపై అవ గాహన పెంచుకోవాలని, వాటిని గౌరవిస్తూ భావితరాల కు అందించేలా కృషి చేయా లని ఆయన సూచించారు. మరగొళ్ల పోటీల్లో పాల్గొన్న వెంకటేష్, లాల్ శావ్ కొమురం విటల్ పీవో అభినం దించారు.ఈ కార్యక్రమంలో సాంస్కృతిక గిరిసిబ్బంది, ఐటీడీఏ ఏపీఓ వసంతరావు, ఏపీఓపీవిట జి ఆత్రం భాస్కర్, ఈఈ తానాజీ, డి ప్యూటీ డిఇఓ గోడం చందన్, గిరిజన క్రీడల అధికారి కె పార్థసారథి అధికారులు, సిబ్బంది, ఆదివాసీ కళాకారులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## పత్తి పంటను పరిశీలించిన జి ఓ ఐ డిసిడి డైరెక్టర్ డాక్ట ర్ వాఘ్మారె



**ఇచ్చోడ, సెప్టెంబర్ 10, (ప్రజా జ్యోతి )** మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివి టీ (కపాస్ క్రాంతి ) పథకంలో భాగంగా బుధవారం ఇచ్చోడ గ్రామంలోని రైతు భా స్కర్ సాగు చేస్తున్న పత్తి పంటను డా. వాఘ్మారే, డైరెక్టర్, డిసిడి, జిఓ సంద ర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పత్తి పంట సాగు విధానం, పాటిస్తున్న పంట యాజమాన్య పద్ధతులు, విత్తనాల వినియోగం తదితర అంశాలను రైతును అడిగి వివరంగా తెలుసుకున్నారు. అనంతరం రైతులకు పత్తి పంటలో సమగ్ర పంట యాజమాన్య పద్ధతులు, శాస్త్రీయ సాగు విధానాలు, అధిక దిగుబడుల సాధనకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, సహాయ వ్యవసాయ సంచాల కులు, ఇచ్చోడ రామ్కిషన్, సహాయ వ్యవసాయ సంచాలకులు, బోథ్ శ్రీధర్ స్వామి, టెక్నికల్ అసిస్టెంట్ విశ్వా మిత్ర, విశ్వనాథ్, మండల వ్యవసాయ అధికారి తిరు మల, వ్యవసాయ విస్తరణ అధికారి సంజీవ్ నాయక్, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## రైతులతో కలిసి పొలాల పండుగలో శ్యామ్ నాయక్

రైతుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న

కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి



**ఆసిఫాబాద్, సెప్టెంబరు 10 ప్రజా జ్యోతి** పొలాల పండుగ సందర్భంగా ఆసిఫాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి అజ్మీర శ్యామ్ నాయక్ రైతులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులతో ఆత్మీయంగా మమేకమై వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన పండుగలో రైతులతో కలిసి పాల్గొని వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా శ్యామ్ నాయక్ మాట్లాడుతూ.. వ్యవసాయమే రైతు కుటుంబాలకు ప్రధాన జీవనాధారమని అన్నారు. ఎండా, వానలను లెక్కచేయకుండా కష్టపడుతున్న రైతుల శ్రమకు సమాజం ఎల్లప్పుడూ గౌరవం ఇవ్వాలని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. పొలాల పండుగ రైతుల జీవితాల్లో సంతోషం, సిరిసంపదలు నింపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మంగ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్, కౌన్సిలర్లు కార్తీక్, గోవింద్, హనుమాన్లు, స్వరూపరాణి, సాయి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ తరీకి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వైరాగడ్ మారుతి పటేల్, మాజీ ఎంపీపీ బాలేష్గౌడ్, ఆసిఫాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాపర్తి మురళి, టౌన్ ప్రెసిడెంట్ ఇమ్రాన్, సీనియర్ నాయకులు విజయ్, నిజాం, అతిక్తో పాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# యువత భవిష్యత్తు కోసం సీసీఐని పునః ప్రారంభించాలి

అసెంబ్లీలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రస్తావించాలి

హామీ నిలబెట్టుకోకుంటే దశలవారీగా ఉద్యమాలు

మాజీ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమెంధర్




**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 10,( ప్రజా జ్యోతి)**ఆదిలాబాద్ యువత భవి ష్యత్తును దృష్టిలో పెట్టుకొని మూతపడిన సీసీఐ పరిశ్రమను పునఃప్రారంభించే అం శాన్ని అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్ర స్తావించాలని మాజీ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ డిమాండ్ చేశారు. కేంద్రమంత్రి హమీషా ఎన్నికల సమయంలో ఇచ్చిన సీసీఐ పునః ప్రారంభ హామీని నిలబె ట్టుకోవాలని ఆయన కోరారు. సీసీఐ పరిశ్రమ పునః ప్రారంభం కోసం ఆదిలాబాద్ పట్టణంలో కొనసాగుతున్నరిలే నిరాహార దీక్షలు గు రువారం 33వ రోజుకు చేరుకున్నాయి. శాంతినగర్ భు క్తాపూర్, శ్రీరామ్ కాలనీకి చెందిన నాయకులు, కార్య కర్తలు దీక్షలో పాల్గొన్నారు. పట్టణ అధ్యక్షుడు అజయ్, ఫ్లోర్ లీడర్ వెనుగంటి ప్రకాష్ ఆధ్వర్యంలో దీక్ష కొనసాగించారు. దీక్ష శిబిరాన్ని సందర్శించిన మాజీ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ దీక్షాదారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర మంత్రి ఇచ్చిన హామీకే విలువ లేకుండా పోయిందని విమ ర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజా వేదికగా సీ సీఐ పరిశ్రమను పునః ప్రారం భిస్తామని హామీ ఇచ్చినప్ప టికీ, సంవత్సరాలు గడుస్తున్నా సీసీఐ పునఃప్రారంభంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించకపోవడం, యువత ఉద్యోగాలను కాలరాయడమే అన్నారు. ఆదిలాబాద్లో సీసీఐ పరిశ్రమ పునఃప్రారం హభమైతే స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొ న్నారు. అందుకే రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మె ల్యే పాయల్ శంకర్ యువ త పై చిత్తశుద్ధితో, భవిష్య త్తును దృష్టిలో పెట్టుకొని సీ సీఐ అంశాన్ని బలంగా ప్రస్తావించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోతే ఆదిలాబాద్ యువత, ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళనలు, ఉద్యమ కార్యక్రమాలు చేపడతామ నిజోగు ప్రేమేంద ర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దాసరి రమేష్, సలీం, అశోక్ స్వామి, మహేష్,బీమా అశోక్, గాజరి వినోద్, కృష్ణ, అరవింద్, సాయి, గంగన్న, ఉషన్న, పోచ్చన్న, రాజు, సత్తన్న తదితరులు పాల్గొ న్నారు.

# శ్రీరాంపూర్ ఏరియా పర్యటనలో ఎస్ఆర్పీ ఓసీపీని సందర్శించిన జీఎం (సేఫ్టీ) కార్పొరేట్ సాయిబాబు

**మంచిర్యాల, 10, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా పర్యటనలో భాగంగా సింగరేణి జీఎం (సేఫ్టీ) కార్పొరేట్ సాయిబాబు గురువారం ఎస్ఆర్పీ ఓపెన్కాస్ట్ ప్రాజెక్టను సందర్శించారు. శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్తో కలిసి ఆయన ఓసీపీ పరిధిలోని వివిధ పని ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పని ప్రదేశాల్లో అమలు చేస్తున్న రక్షణ చర్యలను, భద్రతా ప్రమాణాలను పరిశీలించారు. రక్షణతో కూడిన ఉత్పత్తికే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. ప్రమాదాలకు తావులేకుండా భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ ఉత్పత్తి సాధించే దిశగా చర్యలు చేపట్టాలని ఓసీపీ అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్పీ ఓసీపీ ప్రాజెక్ట్ ఆఫీసర్ సీహెచ్ వెంకటేశ్వర్లు, మేనేజర్--1 శ్రీనివాస్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సత్యనారాయణ, ప్రాజెక్ట్ ఇంజనీర్ నాగరాజు, ఎస్ఎస్ఓ సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## బీసీల లెక్క తేల్చాల్సిందే!

**కులగణనలో ప్రత్యేక కాలమ్.. యూనిక్ కోడ్ ఇవ్వాలి**

**నేడు అంబేద్కర్ చౌరస్తాలో బీసీల ధర్మ పోరాట దీక్ష**



**ఆసిఫాబాద్, సెప్టెంబరు 10 ప్రజా జ్యోతి** కులగణనలో బీసీల పూర్తి వివరాలను నమోదు చేసి, వారి జనాభా లెక్కలను స్పష్టంగా తేల్చాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నర్ రమేష్ డిమాండ్ చేశారు. బీసీలకు న్యాయం జరిగే వరకు ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గురువారం ఆసిఫాబాద్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా చేపట్టనున్న జాతీయ జనగణనలో బీసీ కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం 2025 మే 1న కేబినెట్ సమావేశంలో నిర్ణయించిందన్నారు. అయితే కులగణనలో బీసీలకు ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయడంతోపాటు ప్రతి కులానికి ప్రత్యేక యూనిక్ కోడ్ కేటాయించాలని డిమాండ్ చేశారు. లేకుంటే బీసీల జనాభా, సామాజిక పరిస్థితులపై కచ్చితమైన గణాంకాలు అందుబాటులోకి రాక తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యం తదితర రంగాల్లో జనాభా ప్రాతిపదికన న్యాయమైన వాటా దక్కాలంటే కచ్చితమైన కులగణన తప్పనిసరని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో ధర్మ పోరాట దీక్షలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో దీక్ష నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు, యువత, విద్యార్థులు, మహిళలు, బీసీ వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దీక్షను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తమ డిమాండ్లపై కేంద్ర ప్రభుత్వం స్పందించే వరకు పోరాటం కొనసాగిస్తామని రమేష్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్కుమార్, రైతు సంఘం అధ్యక్షుడు వైరగడే మారుతి పటేల్, బీసీ జేఏసీ జిల్లా వైస్ చైర్మన్ పొన్న రమేష్, బీసీ యువజన సంఘం డివిజన్ అధ్యక్షుడు బొట్టుపల్లి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి శుక్రవారం జాతరకు సర్వం సిద్ధం

## నేడే భవాని మాత, ఎల్లమ్మ తల్లి గుట్ట జాతర భక్తుల రాకకు విస్తృత ఏర్పాట్లు.. పటిష్ఠ పోలీసు బందోబస్తు

## జాతర ప్రాంగణాన్ని పరిశీలించిన సర్పంచ్ బాపూజీ, సీఐ వేణుగోపాల్, ఎస్సై మహేందర్

**ఆసిఫాబాద్ ఆర్సీ, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని సరండి గ్రామపంచాయతీ పరిధిలోని సరండి గ్రామ శివారులోని గుట్టపై కొలువుదీరిన భవాని మాత, ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవం నేడే ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. శుక్రవారం జరిగే జాతర మహోత్సవానికి చుట్టుపక్కల గ్రామాలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. భవాని మాత, ఎల్లమ్మ తల్లి గుట్ట జాతరకు భక్తుల్లో ఎంతో విశ్వాసం ఉండటంతో ప్రతి సంవత్సరం జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతూ అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. ఈ నేపథ్యంలో నేటి జాతరను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు గ్రామపంచాయతీ పాలకవర్గం, పంచాయతీ సిబ్బంది, స్థానికులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేశారు.

**నేటి శుక్రవారం జాతరకు సర్వం సిద్ధం**

సర్పంచ్ మొహర్లే బాపూజీ అధ్యక్షతన జాతర ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ భక్తులకు అవసరమైన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించారు. జాతర ప్రాంగణం, భక్తుల రాకపోకలు, వాహనాల రద్దీ, పారిశుధ్యం తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. జాతరకు వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమ్మవార్లను దర్శించుకునేలా అవసరమైన చర్యలు చేపట్టారు.

**జాతర ప్రాంగణాన్ని పరిశీలించిన పోలీసులు**

జాతర సందర్భంగా భక్తుల భద్రతకు ఎలాంటి లోటు లేకుండా పోలీసు శాఖ అప్రమత్తమైంది. సర్పంచ్ మొహర్లే బాపూజీ అధ్యక్షతన బుధవారం జాతర ప్రాంగణాన్ని సీఐ వేణుగోపాల్, ఎస్సై మహేందర్ క్షుణ్ణంగా పరిశీలించారు. భక్తుల రద్దీ, వాహనాల రాకపోకలు, జాతర ప్రాంగణంలో భద్రతా పరిస్థితులను పరిశీలించి పలు సూచనలు చేశారు. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ఠ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు సీఐ వేణుగోపాల్, ఎస్సై మహేందర్ తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అవసరమైన ప్రాంతాల్లో పోలీసు సిబ్బందిని అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని, ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

**భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు**

సర్పంచ్ మొహర్లే బాపూజీ మాట్లాడుతూ.. భవాని మాత, ఎల్లమ్మ తల్లి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. జాతరకు వచ్చే ప్రతి భక్తుడు ప్రశాంతంగా అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని సంతోషంగా తిరిగి వెళ్లేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. జాతర గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుందని, గ్రామ ప్రజల ఐక్యతకు కూడా జాతర వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. గ్రామస్థులు, యువత, ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది సమన్వయంతో జాతర ఏర్పాట్లలో భాగస్వాములవుతున్నారని తెలిపారు.

**తండోపతండాలుగా తరలిరావాలని పిలుపు**

నేడే జరిగే భవాని మాత, ఎల్లమ్మ తల్లి బోడగుట్ట జాతరకు భక్తకోటి ప్రజానీకం తండోపతండాలుగా తరలిరావాలని సర్పంచ్ మొహర్లే బాపూజీ పిలుపునిచ్చారు. కుటుంబ సభ్యులతో కలిసి జాతరకు హాజరై అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవాలని కోరారు. భవాని మాత, ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. జాతర సందర్భంగా సరండి గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొననుంది. భక్తుల రాకతో బోడగుట్ట జాతర ప్రాంగణం భక్తజన సందోహంతో కిటకిటలాడనుంది. భక్తులు క్రమశిక్షణ పాటిస్తూ పోలీసు సిబ్బంది, నిర్వాహకులకు సహకరించాలని కోరారు.

**సమన్వయంతో జాతర నిర్వహణ**

జాతర విజయవంతంగా నిర్వహించేందుకు గ్రామపంచాయతీ పాలకవర్గం, పోలీసు శాఖ, పంచాయతీ సిబ్బంది, స్థానికులు సమన్వయంతో పనిచేస్తున్నారు. భక్తుల రాకపోకలు సులభంగా ఉండేలా, రద్దీ సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. జాతర పూర్తయ్యే వరకు ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తుల భద్రత, ప్రశాంతతకు ప్రాధాన్యతనిస్తూ నేటి జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని గ్రామపంచాయతీ పాలకవర్గం కోరింది. భవాని మాత, ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో జాతర మహోత్సవం ఘనంగా, భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా జరగాలని గ్రామస్థులు ఆకాంక్షిస్తున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మొహర్లే బాపూజీ, సీఐ వేణుగోపాల్, ఎస్సై మహేందర్, పంచాయతీ కార్యదర్శి సోనం, ఉప సర్పంచ్ గుర్నులే దొడ్డజి (బాపన్), వార్డు సభ్యులు విజయ్, రమాదేవి, మహేశ్వరి, సీనియర్ మెట్ రాజ్‌కుమార్, స్థానికులు సునీల్ తదితరులు పాల్గొన్నారు. జర్నలిస్ట్ కృష్ణపల్లిసురేష్!.




## రోస్టర్ పాయింట్ 22 సవరణ చేసి,గ్రూప్ త్రీ కు న్యాయం చేయాలని

**కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ నాయక్ తాహసిల్దార్ లకు వినతి పత్రలు అందజేసిన**

**తెలంగాణ మాల మహానాడు కమిటీ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా:**

**సెప్టెంబర్10,ప్రజాజ్యోతి సిర్పూర్(టి) నియోజక వర్గ ప్రతినిధి: కబీర్** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజక వర్గంలోని సిర్పూర్ కాగజ్నగర్ మండలంలో మాల మహానాడు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రోస్టర్ పాయింట్ 22 సవరణ చేసి గ్రూప్ త్రీ కు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం కాగజ్ నగర్ సబ్ సబ్ కలెక్టర్ కు, అదేవిధంగా తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పరుస వెంకటేష్, ఉపాధ్యక్షులు ఎల్ల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ మొగలి వెంకటేష్ మాల మహానాడు నాయకులతో కలిసి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న రిజర్వేషన్ విధానంలో ఎస్సీ గ్రూప్-3 (మాల మరియు 25 ఇతర కులాలు) కు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆ వర్గానికి చెందిన నిరుద్యోగ అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు కాగజ్నగర్ సబ్ కలెక్టర్ కు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కమిటీ మాల మహానాడు కాగజ్నగర్ సబ్ కలెక్టర్ కు, మరియు నయాబ్ తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. 2025 ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఎస్సీ గ్రూప్-3 కి 5 శాతం రిజర్వేషన్ కేటాయించడం జరిగింది. అని అన్నారు.అయితే ఈ గ్రూపునకు మొదటి రోస్టర్ పాయింట్ నెంబర్ 22 గా ఉంది. తర్వాత 41, 62, 77 మరియు 91వ పాయింట్లుగా ఉన్నాయి. అంటే ప్రభుత్వ నియామక నోటిఫికేషన్ లో 20 ఉద్యోగాలు దాటిన తర్వాత కానీ తొలి అవకాశం రాదు. రోస్టర్ పాయింట్ నెంబర్ 22 వరకు ఎలాంటి వెయిటేజీ లేదు. పైకి 5 శాతం రిజర్వేషన్ ఉన్నట్లు కనిపిస్తున్నా ఆచరణలో ప్రాతినిధ్యం లభించడం లేదని వారు పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని కులాలకు మొదటి 20 రోస్టర్ పాయింట్ల లోపే ప్రాతినిధ్యం కల్పించారని, కానీ ఎస్సీ గ్రూప్-3 లో ఉన్న మాలతో సహా 25 కులాలకు మాత్రం మొదటి 20 పాయింట్ల లోపు ఒక్క అవకాశం కూడా కల్పించలేదని తెలిపారు. ఇప్పటివరకు విడుదలైన అన్ని నోటిఫికేషన్లలో ఎస్సీ గ్రూప్-3 వారికి ప్రాతినిధ్యం కేవలం 2.8 శాతం మాత్రమే లభించిందని ఆందోళన వ్యక్తం చేశారు.



**వారి ప్రధాన డిమాండ్లు:**

1) ఎస్సీ గ్రూప్ 3 లోని కులాలకు మొదటి 20 పాయింట్ల లోపు 2 రోస్టర్ పాయింట్లను కేటాయించాలి.

2) రోస్టర్ పాయింట్లను సరిచేసిన తర్వాత మాత్రమే ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు, నోటిఫికేషన్లు చేపట్టాలి.

3) జనరల్ రిక్రూట్మెంట్ లో మరియు తక్కువ ఉద్యోగాలు ఉన్న చోట్ల షార్టర్ రోస్టర్ పాయింట్ల విధానాన్ని అమలు చేయాలి.

ఈ విషయంపై వెంటనే చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని, ఈ విజ్ఞప్తిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల మహానాడు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు. పరుస వెంకటేష్, ఉపాధ్యక్షులు ఎల్ల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకటేష్, సలహాదారులు ముల్కల సుభాష్ (రిటైర్డ్ ఎమ్మార్వో) జిల్లా సంయుక్త కార్యదర్శి కదారి శ్రీనివాస్ మరియు ముత్తునూరి ప్రకాష్, గాదె సురేష్, మేకల క్రాంతి పరుస వినయ్, పరుస అరవింద్ పాల్గొన్నారు

# "అంబులెన్స్ మాఫియా" మరియు దోపిడీ "పాయింట్ సిస్టమ్"పై ఉక్కుపాదం మోపాలి

మంచిర్యాల

హెల్త్‌కేర్ రిఫార్మ్స్ డాక్టర్స్ అసోసియేషన్ (హెచ్ఆర్‌డీఏ)



**మంచిర్యాల, 10 సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ ఆసుపత్రి ముందు కొనసాగుతున్న "అంబులెన్స్ మాఫియా" ఆగడాలపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ హెల్త్‌కేర్ రిఫార్మ్స్ డాక్టర్స్ అసోసియేషన్ (హెచ్ఆర్‌డీఏ) మంచిర్యాల శాఖ నాయకులు గురువారం మంచిర్యాల డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) ఇగ్గడి భాస్కర్‌కు వినతిపత్రం సమర్పించారు. ప్రైవేట్ అంబులెన్స్ నిర్వాహకుల అక్రమ, మాఫియా తరహా విధానాలను, ముఖ్యంగా ఏకపక్ష "పాయింట్ సిస్టమ్" గురించి హెచ్ఆర్‌డీఏ బృందం డీసీపీ దృష్టికి తీసుకెళ్లింది. ఈ సిండికేట్ కింద ప్రైవేట్ నిర్వాహకులు అత్యవసర రవాణాను గుత్తాధిపత్యం చేసి, అత్యంత ప్రమాదకరమైన మరియు నిస్సహాయ వైద్య అత్యవసర పరిస్థితుల్లో ఉన్న పేద కుటుంబాల నుంచి అధికంగా డబ్బులు వసూలు చేస్తూ కనికరం లేకుండా దోచుకుంటున్నారని అన్నారు. హెచ్ఆర్‌డీఏ ఈ దారుణాలను తీవ్రంగా ఖండిస్తూ, ప్రజలను రక్షించడానికి పలు ముఖ్యమైన డిమాండ్లను సమర్పించింది. ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణ వెలుపల ప్రైవేట్ అంబులెన్స్ డ్రైవర్లు నడుపుతున్న దోపిడీ "పాయింట్ సిస్టమ్" సిండికేట్‌ను తక్షణమే రద్దు చేయాలని కోరారు. అలాగే పారదర్శకత, ప్రయాణికుల భద్రత, జవాబుదారీతనం ఉండేలా అన్ని ప్రైవేట్ అంబులెన్స్‌లకు కఠినమైన జీపీఎస్ నిఘా, ట్రాకింగ్ మరియు మానిటరింగ్ విధానాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. బాధలో ఉన్న రోగులను వేధించే, దోపిడీ చేసే లేదా అధిక ఛార్జీలు వసూలు చేసే అంబులెన్స్ నిర్వాహకులు, డ్రైవర్లపై కఠినమైన పోలీసు చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మెరుగైన వైద్య కేంద్రాలకు అత్యవసరంగా తరలించాల్సిన పేద రోగులకు ఉచిత, సత్వర, సురక్షితమైన రవాణా అందించేలా ప్రభుత్వ అంబులెన్స్ సేవలను బలోపేతం చేసి విస్తరించాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులు అప్పటికే ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందినవారని, ప్రాణాపాయ స్థితిలో వారిని ప్రైవేట్ అంబులెన్స్ సిండికేట్ల దయాదాక్షిణ్యాలకు వదిలివేయడం వైద్య నైతికత, మానవ హక్కుల తీవ్ర ఉల్లంఘన అని హెచ్ఆర్‌డీఏ సభ్యులు నొక్కిచెప్పారు. డాక్టర్ ఎగ్గన శ్రీనివాస్ (తెలంగాణ గవర్నమెంట్ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు), డాక్టర్ అనిల్ కుమార్ ముత్తినేని (తెలంగాణ గవర్నమెంట్ మెడికల్ కౌన్సిల్ కో-ఆప్షన్ సభ్యుడు), డాక్టర్ సంతోష్ చందూరి (హెచ్ఆర్‌డీఏ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు) నేతృత్వంలోని ప్రముఖ వైద్యుల బృందం ఈ వినతిపత్రాన్ని అధికారికంగా సమర్పించింది. ఈ బృందంలో డాక్టర్ శ్రీధర్ లెగల (హెచ్ఆర్‌డీఏ సెక్రటరీ), డాక్టర్ ప్రవీణ్ కుమార్ బుద్దె (హెచ్ఆర్‌డీఏ ట్రెజరర్) ఉన్నారు. వీరికి సీనియర్ వైద్యులు డాక్టర్ రాకేష్ చెన్న, డాక్టర్ అభినవ్, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ కుమార్ తదితరులు తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ వినతిపత్రంపై డీసీపీ ఇగ్గడి భాస్కర్ సానుకూలంగా స్పందించారు. పోలీసు శాఖ ఈ అంశంపై సమగ్రంగా దర్యాప్తు చేసి, రోగులను దోచుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటుందని బృందానికి హామీ ఇచ్చారు. తెలంగాణ వ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణ సంస్కరణలు, రోగుల సంక్షేమం మరియు అనైతిక పద్ధతుల నిర్మూలన కోసం పోరాడటానికి హెచ్ఆర్‌డీఏ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ప్రతినిధులు తెలిపారు.

# యూనిక్ పోల్ నంబర్లతో అంతరాయాలకు చెక్

**మ్యాపింగ్‌తో సమస్యాత్మక స్తంభం గుర్తింపు..**

**వేగంగా మరమ్మతులు**

**33 కేవీ పోల్ నంబరింగ్ 90 శాతం పూర్తి..**

**11 కేవీ 50 శాతం పూర్తి**



**ఆసిఫాబాద్, సెప్టెంబరు 10 ప్రజా జ్యోతి** విద్యుత్ వినియోగదారుల కు మరింత నాణ్యమైన, వేగవంతమైన సేవలు అందించేందుకు సాంకేతికతను వినియోగిస్తున్నామని కుమురం భీం ఆసిఫాబాద్ సర్కిల్ ఎస్ఈ ఉత్తమ్ జాడె తెలిపారు. అసెట్ మ్యాపింగ్ ట్రాకింగ్‌లో భాగంగా 33 కేవీ, 11 కేవీ విద్యుత్ స్తంభాలకు యూనిక్ పోల్ నంబర్ల కేటాయింపు, పెయింటింగ్ ప్రక్రియను చేపట్టినట్లు వెల్లడించారు. ఇప్పటివరకు 33 కేవీ స్తంభాలకు 90 శాతం, 11 కేవీ స్తంభాలకు 50 శాతం నంబరింగ్ పూర్తయింద న్నారు. విద్యుత్ లైన్లలో అంతరాయం ఏర్పడినప్పుడు యూనిక్ పోల్ నంబర్ ఆధారంగా మ్యాపింగ్ ద్వారా స్తంభం ఉన్న ఖచ్చితమైన ప్రాంతాన్ని వెంటనే గుర్తించవచ్చన్నారు. తద్వారా సిబ్బందిని సంబంధిత ప్రాంతానికి త్వరితగతిన పంపించి సమస్యను పరిష్కరించే అవకాశం ఉంటుందని తెలిపారు. దీంతో విద్యుత్ అంతరాయాల వ్యవధి తగ్గి వినియోగదారులకు వేగంగా సేవలు అందుతాయని పేర్కొన్నారు. యూనిక్ పోల్ నంబరింగ్‌తో 33 కేవీ, 11 కేవీ లైన్ల నిర్వహణ మరింత క్రమబద్ధంగా చేపట్టవచ్చన్నారు. సిబ్బందికి లైన్లను క్రమపద్ధతిలో కేటాయించి దశలవారీగా నిర్వహణ పనులు చేపట్టడంతోపాటు పూర్తయిన పనుల వివరాలను సులభంగా నమోదు చేసి పర్యవేక్షించవచ్చని చెప్పారు. విద్యుత్ సరఫరాలో పారదర్శకత, వేగం, సమర్థత పెంచేందుకు ఈ వ్యవస్థ కీలకంగా మారుతుందని ఎస్ఈ ఉత్తమ్ జాడె తెలిపారు.

## రవీంద్రఖని ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ ఎన్నిక అధ్యక్షులుగా దుస్స శివప్రసాద్




**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి):** రవీంద్రఖని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్టు దుస్స శివప్రసాద్(నినాదం) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో 16 మంది సభ్యులు పాల్గొన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ రామిళ్ల శ్రీనివాస్(ప్రభ న్యూస్), జనరల్ సెక్రెటరీ పోలుదాసరి శ్రీనివాస్(తెలుగు ప్రభ), కోశాధికారి పరికిపండ్ల రాజు(ప్రజా జ్యోతి)లను ఎన్నుకున్నారు. త్వరలో పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, పేదలకు అండగా నిలిచేందుకు ప్రెస్ క్లబ్ పనిచేస్తుందని అధ్యక్షుడు శివప్రసాద్ తెలిపారు. ప్రెస్ పేరుతో ఎవరైనా వసూళ్లకు పాల్పడితే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తూముల భవిష్యత్,మామిడాల రవీందర్,కందుల ప్రవీణ్,రామిడి సాయి సృజన్,కరెడ్ల రఘు,దండు సదానందం,నరెడ్ల వెంకన్న, కోల శ్రీనివాస్,బొద్దుల భూమయ్య,బత్తుల సతీష్ కుమార్,అప్పని కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**తిర్యాని సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి** :జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని తిర్యాని మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమాన్ని గురువారం స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, విద్యాభివృద్ధికి విశేష కృషి చేస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి ఈ కార్యక్రమంలో సన్మానించారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన తిరుపతి, మహేష్, రవి, సందీప్, సునీత, రమాదేవి, కేజీబీవీలో ఏఎన్ఎంగా పనిచేస్తున్న సరస్వతి, ఐఈఆర్‌పీ సుమన్‌లను తిర్యాని మండల విద్యాధికారి కె. అంజయ్య ఘనంగా సన్మానించారు. శాలువాలతో సత్కరించి, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు వారిలో క్రమశిక్షణ, నైతిక విలువలు, సృజనాత్మకతను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఉత్తమ సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి సత్కరించడం ద్వారా మిగతా ఉపాధ్యాయుల్లో కూడా మరింత స్ఫూర్తి కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ పాఠశాల ఉపాధ్యాయులు అమరేందర్ రెడ్డి, శ్రీనివాస్, దత్తుమూర్తి, సోమశేఖర్, శ్రీనివాస్,ఎస్ ఈ ఆర్ పి యశ్వంత్ , మండలంలోని ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాలికతో అసభ్య ప్రవర్తన, ఫోక్సో కేసు నమోదు.

**లక్షెట్టిపేట, సెప్టెంబర్ 10( ప్రజాజ్యోతి)** పట్టణంలోని గోదావరి రోడ్ కు చెందిన పెండెం సతీష్ ఏ పండిట్ ధర్మపురికి చెందిన ఓ మైనర్ బాలికతో(13) అసభ్యకరంగా ప్రవర్తించడంతో బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు ఫోక్సో కేసు నమోదు చేసినట్లు సమాచారం. గత కొంతకాలంగా బాలికను పూజల పేరుతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్లు సదరు బాలిక బంధువులకు తెలుపడంతో గురువారం సాయంత్రం బాధితులు నిందితుని ఇంటికి వచ్చి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. కాగా, నిందితుడు ఓ యూట్యూబ్ ఛానెల్ లో రిపోర్టర్ గా పనిచేస్తున్నట్లు తెలిసింది. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ 5 వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. పూజల పేరిట మోసపోయిన ఇంకా చాలా మంది సతీష్ వైనంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. సంఘటనకు సంబంధించిన ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కాంగ్రెస్ శాసనసభా పక్ష సమావేశంలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు





**మంచిర్యాల, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి):** అసెంబ్లీ కమిటీ హాల్‌లో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ శాసనసభా పక్ష సమావేశంలో మంచిర్యాల శాసన సభ్యులు శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌లతో కలిసి ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో తాజా రాజకీయ, పాలనాపరమైన అంశాలతో పాటు శాసనసభ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహం, ప్రజా సమస్యలపై చర్చ తదితర అంశాలపై సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు

## గణేష్ మండళ్లకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

**రామకృష్ణాపూర్,సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి):** వినాయక నవరాత్రుల సందర్భంగా పట్టణంలో గణేష్ మండపాలు ఏర్పాటు చేయనున్న నిర్వాహకులు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రామకృష్ణాపూర్ పట్టణ ఎస్ఐ శ్రీధర్ సూచించారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో మండపాలు ఏర్పాటు చేసే ప్రతి నిర్వాహకుడు మండపానికి సంబంధించిన పూర్తి, సరైన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. మండపాల వివరాల నమోదు ద్వారా భద్రతా చర్యలను సమర్థవంతంగా చేపట్టేందుకు వీలుంటుందని తెలిపారు. నిర్వాహకులు ఆలస్యం చేయకుండా వెంటనే రిజిస్ట్రేషన్ పూర్తి చేసి పోలీస్ శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ట్రైనర్ వర్క్‌షాప్‌లో సుదర్శన్ కు"బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు.



**దండేపల్లి, సెప్టెంబర్ 10(ప్రజాజ్యోతి):** ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ రీజియన్–19 ఆధ్వర్యంలో నిర్వహించిన ట్రైన్ ది ట్రైనర్ వర్క్‌షాప్ 2.0 శిక్షణలో దండేపల్లి మండలంలోని తాళ్లపేటకు చెందిన మడావి సుదర్శన్ ప్రతిభ కనబరిచి "బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు"ను కైవసం చేసుకున్నారు. నిర్మల్‌లో నిర్వహించిన ఈ శిక్షణలో అసెస్‌మెంట్, మూల్యాంకన ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసినందుకు ఆయనకు ప్రొవిజనల్ ట్రైనర్‌గా గుర్తింపు కార్డుతో పాటు అవార్డును అందజేశారు. లేబర్ కమిషనర్ ముత్యంరెడ్డి, రీజియన్ అధ్యక్షులు వాడేకర్ లక్ష్మణ్, హెడ్ కోచ్ ఉదయభాస్కర్ చేతుల మీదుగా ఆయన పురస్కారాన్ని అందుకున్నారు. యువతలో వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు కృషి చేస్తానని సుదర్శన్ తెలిపారు. కార్యక్రమంలో ట్రైనర్లు శ్యామ్ రాథోడ్, రామచంద్రుడు, మాధవి పాల్గొన్నారు.

## రాజీయే రాజమార్గం.. లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**ఈ నెల 12న జాతీయ మెగా లోక్ అదాలత్.. ఎస్పీ నితికా పంత్**



**ఆసిఫాబాద్, సెప్టెంబరు 10 ప్రజా జ్యోతిరాజీ** పడదగిన కేసులను పరస్పర అంగీకారంతో త్వరితగతిన పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ చక్కటి వేదిక అని జిల్లా ఎస్పీ నితికా పంత్ ఐపీఎస్ తెలిపారు. ఈ నెల 12న శనివారం నిర్వహించనున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిన్నచిన్న వివాదాలను పెద్ద కక్షలుగా మార్చుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, ధనం వృథా చేసుకోవద్దని సూచించారు. క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన వివాదాలు, కుటుంబ, వైవాహిక సమస్యలు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ తదితర రాజీ పడదగిన కేసులను ఇరువర్గాల అంగీకారంతో పరిష్కరించు కోవచ్చని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వర న్యాయం అందడంతోపాటు వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు.జిల్లాలోని పోలీసు అధికారులు, కోర్టు విధులు నిర్వహించే సిబ్బంది రాజీ పడదగిన కేసులను గుర్తించి ఇరువర్గాలకు కౌన్సెలింగ్ నిర్వహించి అవగాహన కల్పిస్తారని చెప్పారు. కేసుల్లో రాజీ ద్వారా పరిష్కారం కోరుకునే వారు సంబంధిత పోలీసు అధికారులను సంప్రదించాలని సూచించారు. 'రాజీయే రాజమార్గం' అనే భావనతో న్యాయశాఖ కల్పించిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ సాధన ఉద్యమంలో క్రిస్టియన్ జేఏసీ పాత్ర కీలకం

**నకిలీ జేఏసీల పట్ల అప్రమత్తంగా ఉండాలి: చైర్మన్ జిలుకర రవికుమార్ స్పష్టం**

**హైదరాబాద్ :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో క్రైస్తవుల పక్షాన నిలిచి పోరాడిన ఏకైక సంస్థ 'తెలంగాణ క్రిస్టియన్ జేఏసీ' మాత్రమేనని ఆ సంస్థ రాష్ట్ర చైర్మన్ జిలుకర రవికుమార్ స్పష్టం చేశారు. స్వరాష్ట్ర సాధన పోరాటంలో అప్పటి ప్రధాన జేఏసీ నేతలు ప్రొఫెసర్ కోదండరాం, శ్రీనివాస్ గౌడ్, దేవి వరప్రసాద్, అద్దంకి దయాకర్, మల్లెపల్లి లక్ష్మయ్య, స్వామి గౌడ్ తదితరులతో కలిసి క్రిస్టియన్ జేఏసీ చురుకైన పాత్ర పోషించిందని ఆయన గుర్తు చేశారు. ఉమ్మడి పది జిల్లాల్లో అనేక బహిరంగ సభలు, రాస్తారోకోలు, ధూంధాం వంటి ఉద్యమ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించి, రాష్ట్ర ఆవిర్భావం వరకు నిరంతరం పోరాడామని తెలిపారు. అయితే, ఉద్యమ చరిత్ర లేని కొందరు వ్యక్తులు ప్రస్తుతం కొత్తగా 'తెలంగాణ జేఏసీ' పేరిట తెరపైకి వస్తున్నారని, సమాజం వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. నాటి ఉద్యమంలో క్రిస్టియన్ల తరఫున నిలిచింది తమ సంస్థ ఒక్కటేనని స్పష్టం చేశారు. ఈ ఉద్యమంలో క్రిస్టియన్ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ దాసరి శ్యామ్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల సారయ్య, చిలుకూరి రత్నరాజ్, ఖమ్మం ప్రసాద్, స్టీఫెన్, లుదియా పద్మతో పాటు కరీంనగర్ జిల్లా చైర్మన్ డి. జాన్, జాషువా, బి.ఎ. పాల్, ఉదయ్ కుమార్, సామ్యూల్ రాజ్, బాబన్న, జోసెఫ్ అబ్రహాం, శైలేష్, జ్ఞానేందర్, రమేష్, ముప్పిడి వెంకటేష్, జి. భాను, విశాల్ కుమార్, సురేందర్, బాలరాజ్, నోవా, తదితరులు పాల్గొని ఉద్యమాన్ని ముందుండి నడిపించారని ఆయన పేర్కొన్నారు

## జాతీయ లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలి

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్ ప్రేమలత**

**మహబూబ్ నగర్ :** సెప్టెంబర్ 12న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను కక్షి దారులు, బాధితులు వినియోగించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్ ప్రేమలత అన్నారు. గురువారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఛాంబర్ లో జిల్లా న్యాయ సేవ సమితి కార్యదర్శి ,సీనియర్ సివిల్ జడ్జి ఇందిర తో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో జాతీయ లోక్ అదాలత్ గురించి పలు విషయాలు వెల్లడించారు. ఈ సంవత్సరంలో శనివారం జరిగే జాతీయ లోక్ అదాల త్ ను మహబూబ్నగర్ జిల్లా కోర్టు దేవరకద్ర కోర్టు జడ్చర్ల కోర్టు కలుపుకొని ఏడు బెంచీలు సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేశామన్నారు ఈ ఏడాది ఈ జాతీయలోక్ ఆధాలత్ మూడవదని ఈ లోక్ అదాలత్ లో 4000 కేసులను గుర్తించామని ఇందులో ఇప్పటికే 200 కేసులు జాతీయ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించబడ్డాయని అన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీ చేసుకోదగ్గ అన్ని సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు చెక్ బౌన్స్ కేసులు, యాక్సిడెంట్ కేసులు ఇన్సూరెన్స్ కేసులు బ్యాంకులకు సంబంధించిన ప్రీ లిటిగేషన్ కేసులను పరిష్కరించుకోవచ్చని అన్నారు. రాజీమార్గమే రాజ్య మార్గముగా ఈ జాతీయలో లోక్ ఆధాలత్ ను శనివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ లోక ఆధాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకుంటే కోర్టు ఫీజులు తిరిగి వాళ్లకి వాపస్ ఇవ్వబడతాయని అన్నారు. అదేవిధంగా జిల్లా న్యాయ అధికార సేవా సంస్థ కార్యదర్శి ఆధ్వర్యంలో ఆది భూమి చారిటబుల్ ట్రస్ట్ ఫిర్యాదు మేరకు వనపర్తి జిల్లాకు చెందిన 12 మంది వెట్టి చాకిరి పని చేస్తున్న గిరిజనులను మా ప్రత్యేక టీం రక్షించడం జరిగిందని ప్రధాన న్యాయమూర్తి ఎన్ ప్రేమలత గా తెలిపారు.

## కొత్తగూడెం బస్టాండ్ ఏరియాలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు.

**భద్రాది కొత్తగూడెం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో గురువారం సాయంత్రం కొత్తగూడెం సీఐ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులను ఆపి వాహనాల పత్రాలను పరిశీలించారు. మద్యం

# పదవీ విరమణ కార్మికుల వైద్య సమస్యలపై ఏఐటీయూసీ కీలక డిమాండ్లు

**గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీతో సీపీఆర్ఎంఎస్, గ్రాట్యుటీ ట్రస్ట్ బోర్డు సమావేశం**




**మంచిర్యాల, 10, సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** సింగరేణి ప్రధాన కార్యాలయంలో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీతో యాజమాన్యం సీపీఆర్ఎంఎస్, గ్రాట్యుటీ ట్రస్ట్ బోర్డు సమావేశాన్ని గురువారం నిర్వహించింది. ఈ సమావేశంలో పదవీ విరమణ కార్మికుల వైద్య సదుపాయాలు, సీపీఆర్ఎంఎస్ నిధులు, రిఫరల్ వైద్య ఖర్చుల చెల్లింపులు, గ్రాట్యుటీ తదితర అంశాలపై ఏఐటీయూసీ పలు కీలక డిమాండ్లను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లింది. యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ సమావేశంలో పాల్గొని పదవీ విరమణ కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. సీపీఆర్ఎంఎస్ కార్డు నిబంధనలకు అనుగుణంగా పదవీ విరమణ కార్మికులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని ఏఐటీయూసీ కోరింది. ముఖ్యంగా ప్రాణాంతకమైన, తీవ్రమైన వ్యాధుల చికిత్స విషయంలో రూ.8 లక్షల పరిమితితో సంబంధం లేకుండా అవసరమైన పూర్తి స్థాయి వైద్యం అందించాలని డిమాండ్ చేసింది. హార్ట్, రీనల్, న్యూరాలజికల్, క్యాన్సర్, ఎయిడ్స్, సెరిబ్రల్ ఫీవర్, తీవ్రమైన ప్రమాదాలు తదితర తీవ్రమైన అనారోగ్య సమస్యలకు అవసరమైన పూర్తి వైద్య సదుపాయాలు కల్పించాలని యాజమాన్యాన్ని కోరింది. దీనిపై యాజమాన్యం సానుకూలంగా స్పందించి సమస్యను పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చింది. హైదరాబాద్ ఆస్పత్రులకు రిఫరల్‌పై వెళ్లిన కార్మికులు అదనంగా చెల్లించిన వైద్య ఖర్చుల బిల్లుల చెల్లింపులో జాప్యం జరుగుతోందని ఏఐటీయూసీ ప్రస్తావించింది. ఈ ప్రక్రియను ఆన్‌లైన్ చేసి, వైద్య ఖర్చుల బిల్లుల చెల్లింపులు త్వరితగతిన జరిగేలా చర్యలు తీసుకోవాలని యాజమాన్యాన్ని కోరింది. సీపీఆర్ఎంఎస్ ట్రస్ట్‌లో ప్రస్తుతం సుమారు రూ.116 కోట్లు మాత్రమే ఉన్నందున, భవిష్యత్‌లో పదవీ విరమణ కార్మికుల వైద్య అవసరాలను దృష్టిలో ఉంచుకొని అదనంగా రూ.500 కోట్లు జమ చేయాలని ఏఐటీయూసీ డిమాండ్ చేసింది. గ్రాట్యుటీ ట్రస్ట్ అంశంపై కూడా ఏఐటీయూసీ కీలక డిమాండ్‌ను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లింది. గ్రాట్యుటీ ట్రస్ట్‌లో ఎల్ఐసీకి చెల్లించిన గ్రాట్యుటీ ఎంతైతే ఉంటుందో అంతే మొత్తాన్ని కార్మికులకు చెల్లించాలని ఏఐటీయూసీ డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డైరెక్టర్ (పా) గౌతం పోట్రూ పాల్గొన్నారు. అదేవిధంగా జీఎం వెల్ఫేర్, ఈఈఈ, ఆర్సీ, సీఎంఓ, జీఎం ఫైనాన్స్, సీఎంఓఏ అధ్యక్షుడు లక్ష్మీపతి గౌడ్ తదితర అధికారులు పాల్గొన్నారు. పదవీ విరమణ కార్మికుల సంక్షేమం, మెరుగైన వైద్య సదుపాయాలు మరియు వారి ఆర్థిక భద్రత కోసం ఏఐటీయూసీ నిరంతరం కృషి చేస్తుందని యూనియన్ నాయకులు స్పష్టం చేశారు.

# వినాయక చవితి పర్వదినాన్ని పురస్క రించుకొని వేడుకలను సమరాస్యంతో సంతోషంగా జరుపుకోవాలి

**సిర్పూర్ (టి) తాహసిల్దార్ రహీముద్దీన్**

**అన్నిశాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించి ముందస్తు ఏర్పాట్లు చేయాలి, కాగజ్నగర్ డిఎస్పి వహీదోద్దీన్:**

**గణేష్ మండపాల ఏర్పాట్లు విద్యుత్, పరిశుద్యం,త్రాగునీరు రహదారులు తదితర మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తాం కౌటాల సిఐ సంతోష్ కుమార్:**

**గణేష్ మండపాల నిర్వాహకులు సహకరించాలి వినాయక విగ్రహాల ప్రతిష్టాపన నుంచి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా తగిన భద్రత చర్యలు చేపడతాం ఎస్సై డి సాగర్:**

**సెప్టెంబర్10,ప్రజాజ్యోతి సిర్పూర్(టి)నియోజక వర్గ ప్రతినిధి: కబీర్** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టి మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో ఎస్సై డి.సాగర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యుల సమావేశానికి సిర్పూర్ (టి)తాహసిల్దార్ రహీముద్దీన్, కాగజ్ నగర్ డివిజన్ సుప్రిండెంట్ ఆఫ్ పోలీస్ వహీదోద్దీన్,కౌటాల సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ రహీముద్దీన్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యుల తో మాట్లాడుతూ.. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పండుగ వేడుకలను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించు కోవాలని అన్నారు. కాగజ్నగర్ డిఎస్పి వహీదుద్దీన్ మాట్లాడుతూ... అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించి ముందస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. గణేష్ మండపాల నిర్వహాకు లకు ఎలాంటి సందేహాలు అవాంఛనీయ ఘటనలు సమస్యలు ఉంటే పోలీసు అధికారుల దృష్టికి తీసుకురావాలని సమన్వయంతో ఉండి పోలీసులకు సహకరించాలని అన్నారు. కౌటాల సిఐ సంతోష్ కుమార్ మాట్లాడుతూ... గణేష్ మండపాల ఏర్పాట్లు విద్యుత్,పరిశు ద్యం త్రాగునీరు,రహదారులు తదితర మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెడతామని అన్నారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల అధికారులు పరస్పర సమన్వయం తో పనిచేసి వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఎస్.ఐ, డి. సాగర్ మాట్లాడుతూ గణేష్ మండపాల నిర్వాహ కులు సహకరించాలని అన్నారు. విగ్రహాల ప్రతిష్టాపన నుంచి నిమజ్జనం వరకు ఎలాంటి అంచనీయ ఘటనలకు తావు లేకుండా కట్టుదిట్టమైన తగిన భద్రత చర్యలు చేపడుతామని అన్నారు. అనంతరం డిఎస్పి వహీదుద్దీన్ మాట్లాడుతూ.. గణేష్ మండపాల నిర్వాహ కులు నిబంధనలు పాటిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా వేడుకలను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలం లోని గణేష్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

